
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 11, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

మెగాస్టార్ చిరంజీవిని కలిసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, వారి తనయుడు పంతం సందీప్





## జగన్.. మరో కోడికత్తి కేసు

# కథ రె'ఢీ'?

- జగన్ పర్యటనలో యువకుడి అత్యుత్సాహం
- కారెక్కిమరీ జగన్‌కు షేక్‌హ్యాండ్
- పట్టుకున్న సెక్యూరిటీ
- ఒక కోడికత్తి, మరో గులకరాయి కథకు రంగం సిద్ధం?
- ఇప్పటికే తనకు సెక్యూరిటీ పెంచాలని కోర్టులో జగన్ పిటిషన్
- ఇప్పుడు ఈ ఘటనను సాకుగా చూపే యత్నం?
- జగన్ కారెక్కేంత వరకూ పోలీసులు ఏం చేస్తున్నారు?
- జగన్ ప్రైవేట్ ఆర్మీ నిద్రపోతోందా?
- మరో కారు కేసు కుట్ర ప్రచారానికి రంగం సిద్ధం?

(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్‌రెడ్డి ముందు.. కట్టుకథలకు ప్రాణం పోయడంలో చేయి తిరిగిన కథా రచయితలు, సినీ దిగ్గర్శకులు బలాదూరే. ఆ నిజాన్ని విశాఖలో ఒక కోడికత్తి కేసు.. బెజవాడలో ఇంకో గులకరాయి కేసు రుజువుచేశాయి. లేటెస్టుగా మరో హత్యకుట్ర కథకు ప్రాణం పోస్తున్న అనుమానాలకు నంద్యాలజిల్లా సీతారామపురం వేదిక కానుంది. అదే కారు కుట్ర కేసు!

హత్యకు గురైన వైసీపీ నాయకుడు, పసుపులేటి సుబ్బారాయుడు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్‌కు భారీ స్వాగతం లభించింది. ఆయనను చూసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు. పార్టీ ఓడిపోయినా ఆయనకు ఇంకా జనంలో ఇమేజ్ తగ్గలేదని, జగన్‌ను చూసేందుకు, దగ్గరకొచ్చి కరచాలనం చేసేందుకు జనం పోటీలు పడుతున్నారన్న నిజం ఇటీవల జరిగిన ఆయన రెండు పర్యటనలూ రుజువు చేశాయి. ఇది కూటమికి ఒక హెచ్చరిక సంకేతమన్నది వేరే విషయం.

అయితే నంద్యాలజిల్లా పర్యటనలో జరిగిన ఓ ఘటన అనేక అనుమానాలు- జగన్ భవిష్యత్తు ప్రణాళికకు ఊపిరిపోసినట్లు కనిపిస్తోంది. జగన్ చుట్టూ లెక్కలేనంత మంది పోలీసులు, జడ్‌ప్లస్ భద్రత ఉన్న పుటికీ.. ఒక యువకుడు ఆయన కారెక్కి మరీ, అద్దంపైన ఎక్కి జగన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడం అనేక అనుమానాలకు తెరలేచింది.

సహజంగా జడ్ ప్లస్ భద్రత ఉన్న జగన్ సమీపానికి ఎవరినీ పంపించరు. ఆయన కారులో నిలబడి అభివందనం చేసే సమయంలో కూడా భద్రతా సిబ్బంది ఆయన వెనుక, పక్కనే ఉంటారు. కారు ముందు వారితోపాటు, స్థానిక పోలీసులు కూడా పహారాకాస్తుంటారు. జడ్ ప్లస్ భద్రత ఉన్న ఎవరికైనా సెక్యూరిటీ ఇలాగే ఉంటుంది. కానీ వాటిని దాటుకుని ఒక యువకుడు, కారు అద్దాలు ఎక్కి మరీ జగన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చారంటే..

మిగతా.. 2లో

# కింది నుంచి పైకి వద్దాం

- తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం రావాలి
- మనం చేసిన పనులే శాశ్వతం
- తెలుగుదేశం పార్టీ అంటే వెనుకబడిన వర్గాల పార్టీ
- కృష్ణా నీటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాం
- ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



హైదరాబాద్,మహానాడు:

2023లో ప్రత్యేక రాజకీయ పరిస్థితుల వల్ల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో తటస్థంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ విధానాన్ని పార్లమెంట్ ఎన్నికలలోనూ ఇక్కడ కంటిన్యూ చేయడం జరిగింది. ఇక్కడి మెజారిటీ ప్రజలు, పార్టీ అభిమానులు ఏపీకి వచ్చి, అక్కడి ఎన్నికలలో పని చేయడం జరిగింది. భారీ మెజారిటీతో ఏపీలో పార్టీ



గెలవడం జరిగింది. అక్కడికి వచ్చి పార్టీ కొరకు పని చేసిన వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.

2014 ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అలయన్స్‌తో కలిసి 20 సీట్లు గెలిచాం. ఆ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 22 శాతం ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల తరువాత 5 సంవత్సరాలు ఏపీలో పార్టీ ఎప్పుడూ పడని ఇబ్బందులను పడటం జరిగింది. స్టెప్ బై స్టెప్ పోరాటం చేసి ముందుకెళ్లడం వల్ల, ఎవరూ ఊహించని ఫలితాలు గత ఏపీ ఎన్నికలలో ఫలితాలు రావడం జరిగింది.

పబ్లిక్ పాలసీ అనేది ప్రజల జీవితాలలో ముఖ్యమైన పాత్రను వహిస్తాయి. పారదర్శకతతో పబ్లిక్ పాలసీలను తీసుకొచ్చి హైటెక్ సిటీ వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం వల్ల, హైదరాబాద్‌ను

మిగతా.. 2లో

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

- బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం
- ప్రభుత్వంతో భాగస్వామ్యం.. శాటిలైట్ సెంటర్ పై ఆసక్తి
- ముఖ్యమంత్రి లేఖను అందించిన యూనివర్సిటీ బృందం



హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది.

స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్ లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి.

తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో

మిగతా.. 2లో



ప్రజల కష్టాల్ని అర్థం చేసుకోగలను...

3లో



న్యాయం కోసం కన్నీళ్లతో పోటెత్తిన అర్జీదారులు

6లో



విజయ్ పాల్‌తో పాటు సూత్రధారులు... పాత్రధారులను అరెస్టు చేయాలి

9లో



జగన్ రెడ్డి వ్యభిచారులకు, హంతకులకు నాయకుడు

5లో

## అది మేఘా కాదు..

# దగా కంపెనీ!




- ఆ కంపెనీని ఎందుకని బ్లాక్ లిస్టులో పెట్టలేదు?
- సుంకిశాల ప్రాజెక్టు ఘటనకు బాధ్యత నిర్మాణ సంస్థ మెగా ఇంజనీరింగ్ దే
- మేఘా ఇంజనీరింగ్ సంస్థది ముమ్మాటికీ క్రిమినల్ నెగ్లిజెన్సే
- అమృత్ స్కీం ను కూడా మెగా కంపెనీకే ఎందుకు ఇచ్చింది?
- కొడంగల్ ప్రాజెక్ట్ కూడా మేఘా కంపెనీకే దక్కే అవకాశం
- గతంలోనే నాసిరకం పనులు చేస్తోందని కేంద్రం నుంచి షోకాజులు
- కాళేశ్వరంలో నాసిరకం పనులు జరిగాయని విచారణ
- మేఘా కంపెనీ చేసిన అన్నిపనులపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి
- మేఘా తనంత తానుగా గేట్లు అమర్చి, సొరంగం ఓపెన్ చేస్తుంటే వాటర్ బోర్డు ఇంజినీర్లు ఎందుకని పర్యవేక్షించలేదు?
- సుంకిశాలలో జరిగిన నష్టాన్ని మెగా కంపెనీనే భరించాలి
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

సుంకిశాల ప్రాజెక్టు ఘటనకు బాధ్యత నిర్మాణ సంస్థ మెగా ఇంజనీరింగ్ దే. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే విషయాన్ని బయటకు రాకుండా చేసింది. మెగా సంస్థను కాపాడేందుకు గత పాలకులు, ఇప్పటి పాలకులు ప్రయత్నిస్తున్నారు. షిఫ్ట్ ముగిసిన సమయంలో ప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనలో మేఘా ఇంజనీరింగ్ సంస్థది ముమ్మాటికీ క్రిమినల్ నెగ్లిజెన్సే. గతంలోనే నాసిరకం పనులు చేస్తోందని కేంద్రం నుంచి షోకాజులు ఇచ్చారు. మరో పక్క కాళేశ్వరంలో నాసిరకం పనులు జరిగాయని విచారణ జరుగుతోంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అమృత్ స్కీం ను కూడా మెగా కంపెనీకే ఎందుకు ఇచ్చింది? రేపో మాపో... కొడంగల్ ప్రాజెక్ట్



మిగతా.. 2లో

# స్వచ్ బయోతో ఒప్పందం పెద్ద కుంభకోణం

- రేవంత్ రెడ్డి తమ్ముడు ఆ కంపెనీకి డైరెక్టర్
- ఈ వ్యవహారంపై దర్యాప్తు జరగాలి
- 15 రోజుల క్రితం ఏర్పాటైన సంస్థతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోవడమేమిటీ ?
- గోడీ సంస్థతో ఒప్పందం అంటూ సీఎం రేవంత్ గతం లో బోడి మాటలు చెప్పారు
- నాన్ రిలయబుల్ ఇండియన్స్ దగ్గరకే ఎందుకు వెళ్లారు ?
- రేవంత్ రెడ్డి తెచ్చానని చెబుతున్న పెట్టుబడులు అన్నీ బోగసే
- కేటీఆర్ లాగా తనకు ఇంగ్లీష్ రాదని రేవంత్ కు అసూయ
- కేటీఆర్ లాగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి రేవంత్ రెడ్డి మంచి ట్యూటర్‌ను పెట్టుకోవాలి
- రెసిడెన్షియల్ స్కూళ్ళు బాగున్నాయి అని ఎవరైనా నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా
- ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల ను మూసివేసే కుట్ర
- బీఆర్ఎస్ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి,




డాక్టర్ కె సంజయ్

హైదరాబాద్,మహానాడు:

రేవంత్ రెడ్డి తమ్ముడు డైరెక్టర్ గా ఉన్న స్వచ్ బయో తో ఒప్పందం పెద్ద కుంభ కోణం. ఈ వ్యవహారం పై దర్యాప్తు జరగాలి. 15 రోజుల క్రితం ఏర్పాటైన సంస్థ తో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోవడమేమిటీ? గోడీసంస్థ తో ఒప్పందం అంటూ సీఎం రేవంత్ గతం లో బోడి మాటలు చెప్పారు.

సీఎం రేవంత్ రెడ్డి తో పాటు సీ ఎస్ ,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి అమెరికా వెళ్లారు. మొత్తం పాలన అంతా అమెరికా నుంచే నడుస్తోంది. ఇలా ముఖ్యమైన అధికారులు విదేశీ పర్యటన కు వెళ్లిన సందర్భం గతం లో లేదు. రాష్ట్రం లో పాలన పడకేసింది. రేవంత్ రెడ్డి ఎన్నారై లను నాన్ రిలయబుల్ ఇండియన్స్ అన్నారు. మరి వారి దగ్గరకే ఎందుకు వెళ్లారు ? రేవంత్ రెడ్డి తెచ్చానని చెబుతున్న పెట్టుబడులు అన్నీ బోగసే.

కే టీ ఆర్ మీద సీఎం రేవంత్ కు అసూయ తప్ప మరొకటి లేదు. కేటీ ఆర్ లాగా తనకు ఇంగ్లీష్ రాదని రేవంత్ కు అసూయ ఉండొచ్చు. కే టీ ఆర్ లాగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి రేవంత్ రెడ్డి మంచి ట్యూటర్ ను పెట్టుకోవాలి కానీ పిచ్చి విమర్శలు చేయొద్దు. కే టీ ఆర్ ఇంగ్లీష్ పై రేవంత్ చేస్తున్న పిచ్చి విమర్శలు చూసి అందరూ నవ్వుకుంటున్నారు.

రాష్ట్రం లో వైద్యరంగం పడకేసింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీల సంఖ్య దారుణంగా పడిపోయింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత తో సామాన్యులు సైతం ప్రైవేట్ దవఖానాలకు వెళ్తున్నారు. నెలకు రెండు వందల డెలివరీలు జరిగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో, ఇపుడు ఒక్కటి కూడా జరగడం లేదు. మా నియోజక

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 11, ఆగస్టు 2024

# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

(మొదటిపేజీ తరువాయి..)
అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు.

ఈ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్




విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్క రణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు.

స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవలప్మెంట్ లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు.

స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్శిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# కింది నుంచి పైకి వద్దాం

(మొదటిపేజీ తరువాయి..)
అభివృద్ధి చేశాం.

2024 ఎన్నికలలో ఏపీలో వచ్చిన మెజారిటీ పార్టీ పెట్టినప్పటి నుంచి ఇంత వరకు ఎప్పుడూ రాలేదు. 1982 లో వేవ్ వచ్చింది 1994లో విప్లవం వచ్చింది. 1982లో పార్టీ పెట్టి ఎన్‌టి. రామారావు రాష్ట్రమంతటా ఉధృతంగా తిరిగి ప్రచారం చేసి 9 నెలలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చరిత్రసృష్టించారు.

1994లో అప్పటి కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు. అది ఒక చరిత్ర. 2024 ఏపీ ఎన్నికలలో ప్రతిపక్షానికి 11 సీట్లే ప్రజలు ఇచ్చారు. మనకు 95 వేలు, 80 వేలు, 70 వేలు వంటి భారీ మెజారిటీలతో గెలిపించారు. ఇది తెలుగుదేశం పార్టీకి, మనకు వినూత్న అనుభవం. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా క్షేత్రస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేయడం వల్ల ఈ ఫలితాలు వచ్చాయి.

తెలుగుజాతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎన్‌టిఆర్ పార్టీని ప్రారంభించారు. చాలా కాలం ఇక్కడి నుంచే పని చేశాం. హైదరాబాద్‌లో మనం చేసిన అభివృద్ధి ఆర్థికంగా తెలంగాణ రాష్ట్రానికి ఆయువుపట్టుగా మారింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఉంది. దీనికి ప్రధాన కారణం మనం చేసిన ఎకో సిస్టమే.

ఈ ఎకో వ్యవస్థను తరువాత 5 మంది ముఖ్యమంత్రులు ముందుకు తీసుకెళ్లారు. విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఇంప్రూవ్డ్ హైదరాబాద్ సిస్టమ్‌ను ఏపీలో తీసుకొచ్చి, 5 సంవత్సరాలు కష్టపడ్డాం. కానీ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతిని, పోలవారాన్ని నాశనం చేసింది. దీని వల్ల ఏపీలో ఎకో సిస్టమ్ దెబ్బతింది. ఏపీ 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లింది. ఏపీలో రూ.10లక్షల కోట్లు అప్పులు ఉన్నాయి. ఆదాయం చాలా తక్కువగా ఉంది. వీటిని అదిగమించాల్సిన అవసరమున్నది.

రాజకీయాలలో ఎప్పుడ్కైనా మనం చేసిన పనులే శాశ్వతం. 2004లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. అభివృద్ధి చేసినా ఖైరతాబాద్‌లో ఓడిపోయాం. కానీ మనం చేసిన పనులు శాశ్వతంగా మిగిలపోయాయి. ఈ పనులు జాతికి ఏవిధంగా ఉపయోగపడ్డాయో అవే ముఖ్యం.

తెలంగాణ రాష్ట్రంలో 40 ఏళ్లుగా పార్టీని నమ్ముకున్నవారు ఉన్నారు. 25 సంవత్సరాలుగా రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేదు. ప్రజా క్షేత్రంలో నాయకులు ఉండాలి. 1996, 97లో తెలుగుదేశం ప్రభుత్వంలో రామచంద్రరాజు కమిషన్ వేసి, ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీ చేసి అమలు చేయడం జరిగింది.



2004 వరకు వర్గీకరణ వల్ల న్యాయం జరిగింది. ఆనాటి ప్రభుత్వం సరిగా వాదనలు వినిపించకపోవడంతో వర్గీకరణకు వ్యతిరేకంగా ఆనాడు సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చింది. 2024 సంవత్సరంలో అప్పుడు మనం చేసిన వర్గీకరణ సబబు అని అది సోషల్ జస్టిస్‌కు నాంది పలుకుతుందని ఏడుగురుతో సుప్రీం కోర్టు ధర్మాసనం 6:1 మెజారిటీ తీర్పు చెప్పడం జరిగింది. ఆ రోజు మనం చేసింది ఈ రోజు రిలవెంట్ అయ్యింది. తెలుగుదేశం పార్టీ అంటే వెనుకబడిన వర్గాల పార్టీ. దీనిని మళ్లీ శక్తివంతంగా చేసుకోవాలి. అసాధ్యమని కొంత మంది అన్నా కృష్ణా నీటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చాం.

పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చెప్పాలి. ప్రజలతో నాయకులు అనుసంధానం చేసుకుని వెళ్లాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. పార్టీకి, నాయకులకు ఇవే ప్రధాన అంశాలుగా కావాలి. పార్టీని ఎలా ఆర్గన్కైజింగ్ చేసుకోవాలో సిన్సియర్‌గా ఆలోచించాలి. పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రణాళిక తయారు చేసుకోవాలి.

సభ్యత్వ నమోదుపైనే మొదట శ్రద్ధ వహించాల్సిన అవసరముంది. కింది నుంచి పైకి వద్దాం. దీని వల్ల సస్టయినబుల్ లీడర్ షిప్ వస్తుంది.

తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం రావాలి. ఇక్కడ పార్టీని నమ్ముకుని ఉన్న వారికి న్యాయం జరగాలి. కార్యకర్తల నుంచి నాయకత్వాన్ని తయారు చేసుకుని యువతను అభివృద్ధి చేసుకోవాలి.

ఈ కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్‌గౌడ్, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ తెలుగుదేశంపార్టీ సమన్వయకర్త కంభంపాటి రామ మోహన్‌రావు, జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, ప్రేమ్‌కుమార్ జైన్, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన, బండి పుల్లయ్య, నందమూరి సుహాసిని, డాక్టర్ వాసిరెడ్డి రామ నాథం, సామ భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అది మేఘా కాదు.. దగా కంపెనీ!

(మొదటిపేజీ తరువాయి..)
కూడా మెఘా కంపెనీకే దక్కే అవకాశం ఉంది.

ప్రజాధనం, ప్రజల ప్రాణాలతో రాష్ట్ర సర్కార్, మెఘా కంపెనీ ఆటలాడుతున్నాయి. కాళేశ్వరం విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం విచారణను ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తోంది. మేఘా కంపెనీపై చర్యలు తీసుకోకుంటే ప్రజలతో కలిసి ఆందోళనకు సిద్ధం. మేఘా కంపెనీ చేసిన అన్నిపనులపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. చేసిన ఆరోపణలకు సంబంధించి అన్ని ఆధారాలతో నిరూపించడానికి సిద్ధం.

సుంకిశాల ప్రాజెక్టు లో ప్రమాదం ఈ నెల 2న ఉదయం 6 గంటలకు జరిగింది. అపుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. అపుడే ఈ ప్రమాద ఘటనను ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదు?

ఈ ఘటన జరిగినట్టు ప్రభుత్వానికి సమాచారం లేదా ? సమాచారం లేదంటే అసలు ప్రభుత్వం పనిచేస్తున్నట్టా నిద్రపోతున్నట్టా ? ఇది సర్కారుకు సిగ్గుచేటు. ప్రమాదం


మెగా ఎండీ కృష్ణారెడ్డిని సత్కరిస్తున్న సీఎం కేసీఆర్

జరిగిన రోజు ఉదయం ఆరు గంటల షిఫ్టు ముగించుకొని కార్మికులు పంపుహౌస్ బయటికి వచ్చేశారు. ఒక అరగంట ముందు ఈ ప్రమాదం జరిగి ఉంటే వందలాది ప్రాణ నష్టం జరిగి ఉండేది.

నాసిరకం నిర్మాణం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెప్తున్నట్లు తెలుస్తోంది. సుంకిశాల ఘటన జరిగిన వారం రోజులకు, అదీ మీడియా బయట పెట్టిన తర్వాతనే ప్రభుత్వం స్పందించింది.

గత ప్రభుత్వ తప్పిదం వల్లే ఈ ఘటన జరిగిందని మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. మరి గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తారనే కదా ప్రజలు కాంగ్రెసుకు ఓట్లేసి గెలిపించింది.

మరి కాంగ్రెస్ సర్కారు ఎందుకని ఈ ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించలేదు? ఈ ప్రాజెక్టు మున్సిపల్ శాఖ పరిధిలోకి వస్తుంది. ఈ శాఖను స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు కదా, మరి సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎలా సాగుతున్నాయి. అందులో నాణ్యతపరంగా లోపాలు ఏవైనా ఉన్నాయా అని ఎందుకు సమీక్షించలేదు. ఇది సిఎంగా రేవంత్ రెడ్డి వైఫల్యం కాదా?

సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణ కాంట్రాక్టును 2021 జూన్ లో మెగా ఇంజనీరింగ్ సంస్థ టెండరులో దక్కించుకుంది. రూ.1,450 కోట్లతో ప్రారంభమైన ఈ కాంట్రాక్టు అంచనా వ్యయాన్ని ఆ తర్వాత రూ.2,215 కోట్లకు పెంచారు.

సుంకిశాల ప్రాజెక్టును నిర్మిస్తున్న మెగా ఇంజనీరింగ్ సంస్థ తనంత తానుగా గేట్లు అమర్చి, సొరంగం ఓపెన్ చేస్తుంటే వాటర్ బోర్డు ఇంజినీర్లు ఎందుకని పర్యవేక్షించలేదు? అంటే అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారా ... ప్రమాదం జరిగిన విషయాన్ని మెగా ఇంజనీరింగ్ సంస్థ ఎందుకని ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదు? ఎందుకని ఇష్టానుసారంగా వ్యవహరించింది? మెగా ఇంజనీరింగ్ సంస్థ ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడానికి కారణమేంటి ?మెగా ఇంజనీరింగ్ సంస్థది ముమ్మాటికీ క్రిమినల్ నెగ్లిజెన్సే .

నాడు బీఆర్ఎస్ ... నేడు కాంగ్రెస్ ... పాలకులు ఎవరైనా మెగా ఇంజనీరింగ్ సంస్థకు ఎందుకని దాసోహం అంటున్నారు? మతలబేంటి .... కమిషన్లే కదా? ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంగ్రెస్ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు ప్రాజెక్టుల కాంట్రాక్టులన్నీ మెగా ఇంజనీరింగ్ కంపెనీకే కట్టబెడుతోందని, తెలంగాణలో కాంట్రాక్టర్లు ఎవరూ లేరా ? ఆంధ్రా కాంట్రాక్టర్లకు తెలంగాణ సొమ్మును దోచిపెడుతోందని ఇప్పటి సీఎం అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పలుసార్లు ఆరోపించారు.

కమిషన్ల కోసమే కేసిఆర్ సర్కారు కాంట్రాక్టులన్నీ మెగా కంపెనీకి కట్టబెడుతోందని కాంగ్రెస్ గతంలో ఆరోపించింది. తాము అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ అవినీతిని కక్కిస్తామని ప్రగల్బాలు పలికింది. మరి ఏమైంది? గత ప్రభుత్వ అవినీతిపై చర్యలేవీ?

సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనపై తప్పు, గత ప్రభుత్వానిదని కాంగ్రెస్ అంటే ... కాదు ఇప్పటి కాంగ్రెసు సర్కారుదే అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. రెండు పార్టీలు బ్లేమ్ గేమ్ ఆడుతూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయి.

తప్పు గత ప్రభుత్వానిదే కాదు, ప్రస్తుత ప్రభుత్వానిది కూడా. ఈ రెండు ప్రభుత్వాలకు ప్రాజెక్టులపై ప్రేమ కంటే, వాటి ద్వారా వచ్చే కమిషన్లపైనే ఆసక్తి ఎక్కువ. అందుకే కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు.

మెగా ఇంజనీరింగ్ సంస్థ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిందని ఆరోపించిన కాంగ్రెస్ సర్కారు ... ఆ కంపెనీని ఎందుకని బ్లాక్ లిస్టులో పెట్టలేదు? కమిషన్లకు ఆశపడి కాంగ్రెస్ సర్కారు, మెగా ఇంజనీరింగ్ సంస్థను వదిలేయడంతో ఇప్పుడు సుంకిశాల ప్రమాదం జరిగింది.మెగా ఇంజనీరింగ్ సంస్థపై అపుడే చర్యలు తీసుకుంటే ఇపుడీ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా ?

మొన్న అమృత్ స్కీములో కేంద్రం ఇచ్చిన నిర్మాణ పనులను కూడా రేవంత్ సర్కారు మెగా ఇంజనీరింగ్ సంస్థకు కట్టబెట్టింది. ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి సొంత అసెంబ్లీ సెగ్మెంటు కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా మెగా కంపెనీకే ఇస్తారట. అంటే నాసిరకం పనులు చేస్తూ తప్పిదాలకు పాల్పడుతున్న మెగా కంపెనీకే కాంట్రాక్టులు ఎందుకు ఇస్తున్నట్టు ? కమిషన్ల కోసమే కదా ?

వంద శాతం అంచనా వ్యయాన్ని పెంచి మరీ మెగా కంపెనీకి కాంట్రాక్టులు ఇస్తూ భారీగా కమిషన్లు తీసుకుంటూ గత బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ సర్కారు నడుస్తోంది.

తెలంగాణ రాష్ట్రం కాంట్రాక్టర్లకు భోజ్యమైంది. ప్రభుత్వం ఏదైనా పెత్తనం మెగా కంపెనీదే అవుతోంది. వేల కోట్ల ప్రజాధనం కాంట్రాక్టర్ల పాలవుతోంది. పరిస్థితి పేనం నుంచి జారి పొయిలో పడినట్లుగా ఉంది. గొర్రెలను తినోటోడు పోయి బర్రెలను తినోటోడు వచ్చిండు అన్నట్లు పరిస్థితి ఉంది.దొంగల పాలన పోయి గజదొంగల పాలన వచ్చింది అన్నట్లు ఉంది రాష్ట్రంలో పాలకుల పరిస్థితి.

సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనను గోప్యంగా ఉంచడానికి బాధ్యులు ఎవరో తేల్చి, వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టును మున్సినల్ శాఖ పరిధిలోకి వస్తుంది, కాబట్టి ఈ ఘటనకు ఆ శాఖను పర్యవేక్షిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.

ప్రాజెక్టు నిర్మాణ పనులు చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రమాద విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చిందా లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. నాసిరకం నిర్మాణ పనులతో కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెగా కంపెనీపై క్రిమినల్ నెగ్లిజెన్స్ కేసలు నమోదు చేయాలి. నాసిరకం పనులు చేస్తున్న మెగా కంపెనీని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టాలి. ఇచ్చిన కాంట్రాక్టులన్నీ వెనక్కి తీసుకోవాలి.

సుంకిశాలలో జరిగిన నష్టాన్ని మెగా కంపెనీనే భరించాలి. ప్రాజెక్టు జాప్యానికి కారణమవుతున్న కంపెనీపై తగిన చర్యలు తీసుకోవాలి. సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలి. కాళేశ్వరం విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం విచారణను ఉద్దేశపూర్వకం గానే నీరుగారుస్తోంది.మూడు నెలలుగా కమిషన్ చైర్మన్ కు వేతనం కానీ, కావాల్సిన డాక్యుమెంట్స్ గాని ఇవ్వడం లేదంటే సర్కార్ కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు.

ప్రజా ధనం, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న క్రిమినల్ కంపెనీ మేఘా ఇంజనీరింగ్ సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణకు ఆదేశించాలి. చేసిన తప్పిదాలను గుర్తించి మేఘా కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, ఇచ్చిన కాంట్రాక్ట్ పనులను తిరిగి తీసుకోవాలి.

# స్వచ్ బయోతో ఒప్పందం పెద్ద కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి..)
వర్గంలో నా మీద కోపం తో ఈ ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. కేసీఆర్ కిట్ ఇవ్వక పోవడం వల్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు తగ్గాయి. అవసరమైతే కేసీఆర్ పేరు తొలగించి వేరే పేరు పెట్టుకుని కిట్ పథకం కొనసాగించండి.

కేసీఆర్ హయంలో తెలంగాణ విద్యా రంగం అన్ని విధాల వేరే రాష్ట్రాల కన్నా మెరుగ్గా ఉండేది. తెలంగాణ కన్నా వేరే రాష్ట్రాల్లో రెసిడెన్షియల్ స్కూళ్ళు బాగున్నాయి అని ఎవరైనా నిరూపిస్తే నేను ముక్కు నేలకు రాస్తా. ఐటీ మంత్రిగా కే టీ రామారావు రాష్ట్రానికి గణనీయమైన పెట్టుబడులు తెచ్చారు. ఐటీ ఎగుమతులు పెంచారు .లక్షలాది ఉద్యోగాలు సృష్టించారు.

గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారు. దాదాపు 500 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారు. మా నియోజక వర్గం లో ఇప్పటి వరకు ఆరుగురు విద్యార్థులు ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారు .అందులో ఇద్దరు చనిపోయారు. పెద్దాపూర్ అనే గ్రామం లో ఓ విద్యార్థి నిన్ననే చనిపోయారు. ఇంకో విద్యార్థి వెంటి లెటర్ మీద మృత్యువు తో పోరాడుతున్నారు. ఇంతకు ముందు మంచానపడ్డ మన్యం అనే వార్తలు వచ్చేవి. ఇపుడు మంచాన పడ్డ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలు అనాల్సి వస్తోంది.

సీఎం రేవంత్ రెడ్డి భాషలో చెప్పాలంటే ఈ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే. ఈ మరణాల పై ప్రభుత్వం లో ఏ స్థాయి లో సమీక్షలు జరగడం లేదు. కేసీఆర్ హాయం లో 1200 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయి. గురుకులాలను సమీక్షించేందుకు గతం లో సెంట్రల్ కమాండ్ సిస్టం ఉండేది. ఇప్పుడు అలాంటి కమాండ్ సిస్టం లేదు.

ప్రతి రెసిడెన్షియల్ స్కూల్ కు ఓ హెల్త్ సూపర్ వైజర్ ఉండాలి. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటు లో లేవు. విద్యార్థులు పాములు ,ఎలుకల బారిన పడుతున్నారు ..వాటిని నియంత్రించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థులు పడుకునేందుకు కనీసం మంచాలు లేవు ..కింద పడుకోవడం వల్ల పాము కాట్ల బారిన పడుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కి రెసిడెన్షియల్ స్కూళ్ల పై సదభిప్రాయం లేదని ఇటీవల చేసిన వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల ను మూసివేసే కుట్ర జరుగుతోందనే అనుమానం వస్తోంది. రాజకీయాల జోలికి పోకుండా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.


కేసీఆర్ హాయం లో రెసిడెన్షియల్ స్కూళ్ల వల్ల విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇటీవల 3 వేల సీట్ల కోసం లక్ష మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు ..దీన్ని బట్టే రెసిడెన్షియల్ స్కూళ్లకు డిమాండ్ ఎంత ఉందో అర్థం అవుతుంది.

మా నియోజకవర్గంలోఎంత మంది విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూళ్లలో సీట్ల కోసం నా దగ్గరకు వస్తుంటారు .అందరికీ సీట్లు రాని పరిస్థితి. భేషజాలకు పోకుండా రెసిడెన్షియల్ స్కూళ్ల కున్న పేరును పాడు చేయొద్దు.

# జగన్.. మరో కోడికత్తి కేసు కథ రె'ఢీ'?

(మొదటిపేజీ తరువాయి..)
అది ముందస్తు ప్రణాళికలో భాగంగా వేసుకున్న వ్యూహమేనని, బుర్రబుద్ధి ఉన్న ఎవరికైనా స్పష్టమవుతుంది.

అసలు ఆ యువకుడు జగన్ కారు ఎక్కే వరకూ పోలీసులు ఏం చేస్తున్నారు? పోనీ పోలీసులు పట్టించుకోలేదనుకున్నా, జగన్ ప్రైవేటు ఆర్మీ ఏం చేస్తున్నట్లు? జగన్ వెనుక ఉన్న గన్‌మెన్ ఎందుకు చూడలేదు? ఇవన్నీ అనుమానించేందుకు ఉన్న అవకాశాలే. అయితే.. పోలీసులు, రాజకీయ వర్గాలు దీన్ని మరో కోణంలో విశ్లేషిస్తున్నాయి. ఇటీవల జగన్ తనకు 900 మంది పోలీసులతో భద్రత కల్పించాలని, సీఎం చంద్రబాబునాయుడు తరహాలోనే తనకూ సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా సీతారామపురంలో జరిగిన ఘటనను ఉదాహరణగా చూపి, జగన్ ప్రాణాలకు ప్రమాదం ఉన్నందున.. తక్షణం ఆయనకు సెక్యూరిటీ పెంచాలని వాదించే అవకాశం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



గతంలో జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో.. విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడికత్తి కేసును, ఈ సందర్భంగా రాజకీయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. దాడి జరిగిన వె ంటనే విశాఖలోని ఆసుపత్రికి వెళ్లకుండా. విమానంలో హైదరాబాద్ వెళ్లి తనకు నచ్చిన రెడ్డిగారి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారట. అధికారంలోకి వచ్చిన తర్వాత చికిత్స చేశారని చెబుతున్న సదరు డాక్టర్ రెడ్డిగారికి పదవి కూడా ఇచ్చారనుకోండి.

ఆ సందర్భంలో విచారణకు వెళ్లిన ఏపీ పోలీసులకు జగన్ సహకరించలేదు. తనకు ఏపీ పోలీసులపై నమ్మకం లేదని చెప్పారు. చాలకాలం పాటు కోడికత్తి కేసును విచారించిన ఎన్ఐఏ కోర్టుకు హాజరయి, జగన్ ఇప్పటివరకూ సాక్ష్యం ఇచ్చింది లేదు. కోర్టు ఎన్నోసార్లు ఆయనకు మినహాయింపు ఇవ్వడం కూడా విమర్శలకు దారితీసింది.

అప్పుడు సీఎంగా ఉన్నందున సెక్యూరిటీ కోణంలో తాను కోర్టుకు రాలేనని, కావాలంటే కోర్టు నుంచి ఎవరినైనా పంపించి సాక్ష్యం నమోదు చేసుకోవాలని జగన్ న్యాయవాది వాదించారు. నిజంగా తనపై కోడికత్తి శీను తనపై హత్యాయత్నం చేసినప్పుడు, కోర్టుకు హాజరై నాటి సంఘటనను జడ్జికి వివరించాలి కదా? అన్నది ప్రశ్న. అయితే జగన్‌పై హత్యాయత్నానికి సంబంధించి ఆధారాలు లేనందున, కోర్టు కోడికత్తి శీనుకు బెయిల్ ఇచ్చింది. అది వేరే విషయం.

ఆ తర్వాత ఎన్నికల ప్రచార సమయంలో.. బెజవాడలో ప్రచారం చేస్తున్న జగన్‌పై, ఇద్దరు యువకులు రాయి విసిరిన ఘటన సంచలనం సృష్టించింది. వెంటనే ఆసుపత్రికి వెళ్లకుండా ఎన్నికల ప్రచారం చేసి నింపాదిగా ఆసుపత్రికి వెళ్లిన జగన్‌కు.. ఓపెన్‌హార్టు సర్జరీ చేసినంత బిల్డప్పు ఇచ్చిన ఫొటోలు, మీడియాకు పంపించారు. ఆ రాయితో జగన్‌ను హత్య చేయాలని చూశారంటూ కేసు పెట్టి, వారిని జైల్లో పెట్టారు. విచిత్రంగా వారు విసిరిన ఒకే రాయి.. ముందు జగన్ నుదుటకు తగిలి కిందపడి.. విఠలాచార్య సినిమా లెవల్లో మళ్లీ పైకి లేచి, పక్కనే ఉన్న అప్పటి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసుకు తగిలిందని, విచారణ అధికారులు వెల్లడించారు.

ఇక ఆ తర్వాత జగన్ నుదుట గాయానికి సంబంధించి వేసిన ప్లాస్టర్ల సైజు, రోజూ పెరగడం సోషల్‌మీడియాలో బోలెడంత కామెడీ పండించింది. పైగా గాయానికి గాలి రాకుండా అన్ని రోజులు అంత పెద్ద కట్లు కడితే సెప్టిక్ అవుతుందని డాక్టర్ చెల్లెమ్మ సునీత హెచ్చరించింది. అటు సొంత చెల్లి షర్మిల కూడా ఒకే రాయి ఇద్దరికి ఎలా తగులుతుందని లా పాయింట్ తీసింది.

దానితో సిగ్గుపడ్డ జగన్ తన నుదిటిపై ఉన్న ప్లాస్టర్ తీసేశారు. విచిత్రంగా నుదుటిపై ఒక చిన్న గీత కూడా కనిపించలేదు. అది వేరే 'కథ'. దాని తర్వాత జగన్ సెక్యూరిటీ పెంచుతూ నిఘా దళపతి ఉత్తర్వులిచ్చారు.

ఇప్పుడు సీతారామపురంలో యువకుడి అత్యుత్సాహ యవ్వారం పరిశీలిస్తే.. ఆ యువకుడు జగన్‌ను హత్య చేసేందుకే కారు ఎక్కాడని, ఈ ఘటనలో కూటమి సర్కారు వైఫల్యం చెందిందన్న కొత్త కథకు ప్రాణం పోసేందుకు.. వైసీపీ కొత్తగా తయారుచేసుకున్న ప్రచారంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ యువకుడికి చంద్రబాబునాయుడు, పవన్,లోకేష్‌తో సంబంధాలున్నాయి కాబట్టి.. ఆ ముగ్గురిపైనా కేసులు పెట్టాలని, వైసీపీ వ్యూహబృందం డిమాండ్ చేసినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఏతావతా.. ఈ ఘటనను ఉదాహరణగా చూపించి, అటు హైకోర్టులో తన భద్రత పెంచుకోవడం.. ఇటు రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వానంగా ఉన్నాయని, ప్రతిపక్షనేత ప్రాణాలకే భద్రత లేదని గత్తర చేసే కొత్త కథకు సిద్ధమవుతున్నట్లే కనిపిస్తోంది.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 11, ఆగస్టు 2024





# ప్రజల కష్టాల్ని అర్థం చేసుకోగలను...

## దేశం, కేంద్రం మీ వెనకే ఉంటుంది హామీ ఇస్తున్నా' : వయనాడ్‌లో పీఎం మోదీ

**న్యూఢిల్లీ,మహానాడు:**

ప్రకృతి విపత్తు గురైన వయనాడ్ ప్రజల కష్టాల్ని అర్థం చేసుకోగలను... దేశం, కేంద్రం మీ వెనకే ఉంటుంది హామీ ఇస్తున్నా' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంకా.. ఆయన మాట్లాడుతూ.. విపత్తు మిగిల్చే కన్నీళ్లను స్వయంగా చూశా.. విపత్తు పరిస్థితులు తనకు తెలుసు.. 'ఓ విపత్తును స్వయంగా చూశాను... 45-47 ఏళ్ల క్రితం గుజరాత్లోని మార్బీలో ఓ డ్యామ్ ఉండేది. భారీ వర్షాలతో అది కొట్టుకుపోవడంతో మార్బీ నగరం మొత్తం 10-12 ఫీట్లు నీటితో మునిగింది. 2500 మందికి పైగా చనిపోయారు. వాలంటీరుగా ఆరు నెలలు నేనక్కడే ఉన్నాను. వయనాడ్ విపత్తు సంభవించిన రోజు ఉదయమే కేరళ సీఎం పినరయి విజయన్తో మాట్లాడానని ప్రధాని మోదీ అన్నారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చానన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ, పోలీసులు, వైద్యులు వీలైనంత వేగంగా బాధితుల వద్దకు చేరుకున్నారని తెలిపారు. నిధుల కొరత కారణంగా పనులు ఆగిపోకుండా కేరళ ప్రభుత్వానికి కేంద్రం అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబాలను కలిశానని, విపత్తుతో ప్రజల కలలు శిథిలమైపోయాయని ప్రధాని పేర్కొన్నారు.

### ఈనెల 15వ తేదీ నుండి

# రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు

- వచ్చే నెల 30వరకు భూ వివాదాలపై ప్రతి గ్రామంలోనూ సభలు
- భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతోపాటు అన్ని రెవిన్యూ సమస్యలపై అర్జీల స్వీకరణ
- ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి తగిన పరిష్కారం చూపుతాం
- మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



**అమరావతి,మహానాడు:**

ఈనెల 15 నుండి వచ్చే నెల 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తామని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభయ్యే రెవిన్యూ సదస్సులను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యల కారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేల కొద్ది అర్జీలు వస్తు న్నాయని చెప్పారు. వైసీపీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైసీపీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైసీపీ నేతలు భూ రికార్డులను తారు మారు చేశారని ప్రతి రోజూ ఫిర్యా దులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామం లోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా...చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం రోజు సద స్సులు నిర్వహిస్తామని చెప్పారు.

భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతోపాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్ తోపాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు.

ప్రతి రోజు ఉదయం 9 గంటలకే రెవిన్యూ సదస్సులు ప్రారంభమవుతాయని, ఏ గ్రామంలో ఎప్పుడు సదస్సులు నిర్వహిస్తారో ఈనెల 13వ తేదీ నాటికి షెడ్యూల్ రూపొం దిస్తామని చెప్పారు. రెవిన్యూ సదస్సులపై గ్రామ గ్రామాన స్థానిక మీడియా, కరపత్రాలు, పోస్టర్లు ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.

# ట్రాఫిక్ జరిమానాలు, శిక్షలు ఇక కఠినం

**న్యూఢిల్లీ,**

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రావడంతో అన్ని విభాగాలతో పాటు పోలీసు విభాగం కూడా అలర్ట్ అయింది. ఆయా జిల్లాల్లో ఎస్పీల ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ముమ్మర తనిఖీ చేపడుతున్నాయి. ఇందులో భాగంగానే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యహరిస్తున్నాయి. ప్రధానంగా ట్రాఫిక్‌లను ఉల్లంఘనలకు పాల్పడే వారికి జరిమానాలు వేయటమే కాకుండా.. తరచూ పట్టుబడేవారికి జైలు శిక్షతో పాటు లైసెన్సులు కూడా రద్దు చేసేలా చర్యలు తీసు కుంటున్నారు. అయితే.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో పాటు నూతన రహదారి నిబంధనలు కూడా అమల్లోకి వచ్చాయి. దేశంలో చాలా వరకు ప్రమాదాలు మద్యం మత్తులో వాహనాలు నడపటం వల్ల, మైనర్లు వావనాలు నడపటం వల్లే జరుగుతున్నట్టు పోలీసు ఉన్నతాధికారులు గుర్తించారు.

కొత్తచట్టంలోని జరిమానాలు, శిక్షలు చూస్తుంటే సాధారణ పౌరులకే కాదు.. నిందితులకు కూడా గుండెదడ పుట్టుకొస్తోంది. ఆ వివరాలివి.




**రెడ్ లైట్ ఉల్లంఘన**
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.500

**అథారిటీ ఆదేశాలను ధిక్కరించడం**
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.2,000

**లైసెన్స్ లేకుండా డ్రైవింగ్**
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

**అతివేగం**
- మునుపటి జరిమానా: రూ.400
- ప్రస్తుత జరిమానా: రూ.1000

**ప్రమాదకరమైన డ్రైవింగ్**
- మునుపటి జరిమానా: రూ.1000
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

**డ్రంక్ అండ్ డ్రైవ్..**
- మునుపటి జరిమానా: రూ.2000
- ప్రస్తుత జరిమానా: రూ.10,000

**రేసింగ్, స్పీడింగ్**
- మునుపటి జరిమానా: రూ.500
- ప్రస్తుత జరిమానా: రూ.5,000

**హెల్మెట్ ధరించకపోవడం**
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.1000, + మూడు నెలలకు లైసెన్స్ రద్దు

**సీట్ బెల్ట్ ధరించకపోవడం**
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.1000

**అత్యవసర వాహనాలను అడ్డుకుంటే..**
- మునుపటి జరిమానా: నిర్దిష్ట జరిమానా లేదు
- ప్రస్తుత జరిమానా: రూ.10,000

**బైక్‌పై ట్రిపుల్ రైడింగ్**
- ప్రస్తుత జరిమానా: రూ.1,200

**ద్విచక్ర వాహనాలపై ఓవర్‌లోడ్**
- మునుపటి జరిమానా: రూ.100
- ప్రస్తుత జరిమానా: రూ.2,000 + మూడు నెలలకు లైసెన్స్ రద్దు.

**ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్**
- మునుపటి జరిమానా: రూ.1,000
- ప్రస్తుత జరిమానా: రూ.2,000





# వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం

- పంటల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతాం
- ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- సోమశిల వద్ద పనులు పూర్తి చేస్తాం
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు,మహానాడు:**

జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మంత్రి నారాయణకి పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో 62 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. ప్రధానంగా ప్రభుత్వం వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూస్తామని చెప్పారు. పంటల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

మండల స్థాయిలో జిల్లా అధికారులు పర్యటించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే ఆయకట్టు స్థిరీకరణ విషయంపై చర్యలు చేపడుతున్నామన్నారు. కాలువల పూడికలు తీయాలని అధికారులను అదేశించామని చెప్పారు. త్వరలోనే సోమశిల వద్ద పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

మంత్రి నారాయణతోపాటు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలక్టర్, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన డంపింగ్ యార్డ్ పనులు

- తెనాలిని సుందర నగరంగా తీర్చిదిద్దాలి
- మున్సిపల్ కమిషనర్‌తో పెమ్మసాని

**తెనాలి, మహానాడు:**

'తెనాలి శివారుల్లోని డంపింగ్ యార్డ్ నుంచి ఉత్పన్నం అవుతున్న దుర్గంధం వల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోడ్లపై పడేస్తున్న చెత్త, బొండాలు వంటి వ్యర్థాల కారణంగా యాక్సిడెంట్లు అవుతున్నాయి. అక్టోబర్ కల్లా ఆ డంపింగ్ యార్డ్ తొలగింపు చర్యలు ప్రారంభించాల్సిందే' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు.

పెమ్మసానిని ఆయన నివాసంలో తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న శనివారం వచ్చి కలిశారు. ఈ సందర్భంగా తెనాలి ప్రధాన సమస్యలలో భాగంగా పెమ్మసాని మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సెగ్రిగేషన్, తరలింపు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ కు ఆనుకుని ఉన్న రోడ్లపై చెత్త వేయకుండా నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయించాలని, భద్రతా పరంగా స్థానిక వార్డు కౌన్సిలర్లను వాలంటీర్లుగా బాధ్యత తీసుకునేలా సంప్రదించాలని ఈ సందర్భంగా పెమ్మసాని సూచించారు.



అలాగే తెనాలి పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు గల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రీనరీ, ప్లాంటేషన్ తదితర బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను త్వరితగతిన చేపట్టాలని కమిషనర్‌కు స్పష్టం చేశారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలి కానీ, పనులు మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ లోపు టెండర్ల దశను పూర్తి చేయించి, అక్టోబర్ మొదటి వారంలో యార్డు పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

# ప్రమాదం లేని ప్రయాణం

- నీటి ప్రమాదాలు నుండి ప్రయాణికులకు రక్షణ కల్పించిన లోకేష్

**దుగ్గిరాల,మహానాడు:**


కొత్త లాకులు వద్ద బకింగ్ హామ్ కెనాల్‌పై ఉన్న ఫుడ్ బ్రిడ్జి సైడ్ వాల్స్ దెబ్బతిన్న కారణంగా గడిచిన నాలుగు ఏళ్లుగా రైతులు, వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు అనునిత్యం భయం భయంతో ప్రయాణం చేశామన్నారు.



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి, మంగళగిరి శాసన సభ్యుడు, నారా లోకేష్ ఆదేశాలు మేరకు దుగ్గిరాల కొత్త లాకులు వద్ద బకింగ్ హామ్ కెనాల్ పై ఉన్న ఫుడ్ బ్రిడ్జి సైడ్ వాల్స్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

నాలుగు సంవత్సరాల కాలం నుండి ఎంతో మంది ప్రజాప్రతి నిధులకు, అధికారులకు, ఈ ఫుడ్ బ్రిడ్జిపై ప్రయాణం చాలా ప్రమాదకరంగా ఉందని ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదని, గ్రామస్తులు వాపోయారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఫుడ్ బ్రిడ్జి సైడ్ వాల్స్ పనులు జరగడంతో దుగ్గిరాల గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు, ఇరుగు పొరుగు గ్రామస్తులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు.







ప్రజలు, రైతులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేష్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ఫుడ్ బ్రిడ్జి సైడ్ వాల్స్ పనులు శరవేగంగా జరగడంతో దుగ్గిరాల మండల ప్రజలు, వాహనదారులు, రైతులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పకూలిన విమానం

- 62 మంది దుర్మరణం!

బ్రెజిల్లో ఘోర ప్రమాదం జరిగింది. 62 మందితో ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలినట్లు ఆ దేశ అధ్యక్షుడు లులా డసిల్వా తెలిపారు. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న అందరూ చనిపోయినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. విన్హెడో నగరంలోని నివాసాలపై విమానం కుప్పకూలినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన వీడియో వైరలవుతోంది.





జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 11, ఆగస్టు 2024

## గవర్నర్ అబ్దుల్ నజీర్ అపాయింట్‌మెంట్ కోరిన వైయస్సార్‌సీపీ నాయకులు

**విజయవాడ,మహానాడు:**
అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పంపై పచ్చమూకల దాడి, నామఫలకం విధ్వంసంపై ఫిర్యాదు చేసేందుకు వైయస్సార్ సీపీ నాయకులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అపాయింట్‌మెంట్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాసిన మాజీ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్రంలో నిరాటంకంగా దాడులు, విధ్వంసాల పర్వం కొనసాగుతోందని, తాజాగా ఏకంగా విజయవాడలో అంబేడ్కర్ సామాజిక మహాశిల్పంపైనే దాడి చేసి, విధ్వంసానికి ప్రయత్నించారని, ఈ ఘటనపై పూర్తి వివరాలతో తన దృష్టికి తీసుకొచ్చేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరారు.



## అభివృద్ధి, సంక్షేమంతోనే జగన్‌కు బుద్ధి చెబుతాం

- **3వ డివిజన్‌లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**విజయవాడ,మహానాడు:**
నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచనలు చేస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలకు అబద్ధాలను ప్రచారం చేసి మభ్యపెట్టాలని చూస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో పరుగులు పెట్టించడమే కాకుండా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జగన్‌కు సరైన బుద్ధి చెబుతామని అన్నారు.
తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కనకదుర్గా నగర్లో నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శనివారం జరిగింది. కనకదుర్గా నగర్ కాలనీ గణేష్ రోడ్డు, నగర కాలనీ 1, 9, 13 రోడ్ల సుమారు రూ.80 లక్షలతో చేపటిన


నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

### భద్రతాదారుడు లేక ఖాళీగా దర్శనమిస్తున్న
## టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్ట్

(వాసు)
**మంగళగిరి,మహానాడు:**
శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి నిత్యం వచ్చి పోయే భక్తుల భద్రత కోసం టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. టూరిస్ట్ అవుట్ పోస్టులో ఒక కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తూ ఉంటారు.గత కొంత కాలం నుండి టూరిస్ట్ పోలీస్ ఔట్ పోస్ట్‌లో ఎవరూ విధులు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తుంది.
ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి నిత్యం భక్తులు వచ్చి పూజలు చేస్తూ మొక్కులు తీర్చుకుంటూ పానకాల నరసింహస్వామిని దర్శించుకుంటారు. అధికంగా దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అభద్రత లేకుండా ఉండేందుకు టూరిస్ట్ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేశారు.కానీ పోలీసులు ఎవరు విధులు, నిర్వహించక పోవడంతో వచ్చిన భక్తులకు ఖాళీగా దర్శనమిస్తుంది.
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గుడి దగ్గర ప్రధానంగా ట్రాఫిక్





సమస్య కూడా తీవ్రతరం అవుతుంది. అవుట్ పోస్టులో పోలీస్ సిబ్బంది ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య కూడా కొంతవరకు తీరవచ్చునని ప్రజలు, భక్తులు కోరుతున్నారు. నిత్యం ఇక్కడికి వచ్చే వాహనాలకు భక్తులకు భద్రత కల్పించేందుకు ఈ టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్ట్‌లో పోలీస్ వారు విధులు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

## కుక్కకాటు సంఘటనలకు ప్రభుత్వానిదే బాధ్యత

- **రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం.**
- **మాజీ మంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,మహానాడు:**
నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కుతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం.
బతికున్న మనుషులను సైతం కుక్కలు చంపి పీక్కుతిన్న సంఘటనలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మరోవైపు చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడం అనేది ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గం. కుక్కకాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల కాలంలో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు.
రాష్ట్రంలో 3,79,156 వీధికుక్కలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపింది. కానీ వీటి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది అని ప్రజలు భావిస్తున్నారు.
గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసింది. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది.మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది.
అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది.ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర



ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు.
ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు జరిగిన కుక్కకాటు సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. (343 కుక్కకాటు ఘటనల వివరాలను అందిస్తున్నాం) ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి.
ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి. క్రమం తప్పకుండా మానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలి.

## ప్రభుత్వ ప్రోద్బలంతోనే అంబేడ్కర్ విగ్రహంపై దాడి

- **మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ధ్వజం**

**తాడేపల్లి,మహానాడు:**
విజయవాడ నడిబొడ్డున అంబేడ్కర్ విగ్రహంపై దాడి అత్యంత హేయమని, ప్రభుత్వ ప్రోద్బలంతోనే ఈ ఘటన జరిగిందని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ధ్వజమెత్తారు. అంబేడ్కర్ అంటే సీఎం చంద్రబాబుకు గౌరవం లేదని, అందుకే ఆయన ఇప్పటి వరకు విజయవాడలో ఆ స్మృతి వనాన్ని సందర్శించలేదని గుర్తు చేశారు.
విజయవాడలో అంబేడ్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేసిన ఆయన, ఈ ఘటనపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమని అన్నారు. చివరకు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికే రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని, ఇది రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన లా అండ్ ఆర్డర్‌ను చూపుతోందని కైలే అనిల్‌కుమార్ స్పష్టం చేశారు.
నిజానికి విజయవాడ, స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చంద్రబాబుకు ఏనాడూ ఇష్టం లేదని, ఆ స్థలాన్ని ఎవరికో కట్టబెట్టి లబ్ధి పొందాలన్నదే ఆయన ఆలోచన అని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. అందుకే రాష్ట్ర విభజన తరవాత 5 ఏళ్లు అధికారంలో ఉన్నా, అంబేడ్కర్ విగ్రహం ప్రతిష్ఠించలేదని గుర్తు చేశారు.
అంబేడ్కర్ స్మృతివనంలో దాడిపై ప్రభుత్వం గంటకో మాట చెబుతోందన్న కైలే అనిల్‌కుమార్, అది ఎవరు చేశారో తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. విజయవాడ నడిబొడ్డున అటు రాజ్‌భవన్, ఇటు పోలీస్



కమిషనరేట్ ఆఫీస్‌కు అత్యంత చేరువలో ఉన్న అంబేడ్కర్ స్మృతివనంపై దాడి.. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. దేశం సమున్నతంగా గౌరవించే వ్యక్తుల జోలికి వస్తే.. ఆ పార్టీలకు పుట్టగతులు ఉండవని కైలే అనిల్‌కుమార్ తేల్చి చెప్పారు.

**పామర్రు ఎమ్మెల్యే వసూల్‌రాజా:**
పామర్రు ప్రస్తుత ఎమ్మెల్యే కుమార్ రాజా కాదు.. వసూల్ రాజా అని కైలే అనిల్‌కుమార్ ఆరోపించారు. ఆయనను ఇప్పటికే అందరూ కలెక్షన్ రాజా అని పిలుస్తున్నారని చెప్పారు. పామర్రులో తన ఇంటిపై నిరాధార ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారన్న కైలే అనిల్‌కుమార్, అక్కడ తాను ఇల్లు కట్టుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. మరోవైపు ఎమ్మెల్యే కుమార్ రాజా పేకాట, అవినీతి, మట్టి, ఇసుక దందాను పామర్రు ప్రజలు ఇప్పటికే గుర్తించారని చెప్పారు.

## కవితకు సోమవారం బెయిల్?

(వాసు)
ఎమ్మెల్సీ కల్వకంట్ల కవితకు సోమవారమే బెయిల్ మంజూరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. వారం రోజుల పాటు ఢిల్లీలో హైలెవల్ సీక్రెట్ చర్చలు జరిపి వచ్చిన కేటీఆర్.. తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో మెడికల్ గ్రౌండ్స్ పై కవితకు బెయిల్ వస్తుందన్న సంకేతాలు ఇచ్చారు.
వచ్చేవారం కవితకు బెయిల్ వస్తుందని.. ప్రాసెస్ లో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఆయన చెప్పిన మాటల ప్రకారం..సాయంత్రానికి కవిత బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో లిస్టు అయినట్లుగా బయటకు వచ్చింది. కవిత పదకొండు కేజీల బరువు తగ్గారని .. హెల్త్ ఇష్యూస్ ఎక్కువగా ఉన్న కారణంగా మెడికల్ గ్రౌండ్స్ మీద బెయిల్ కోరితే.. కోర్టు సంతృప్తి పడితే.. మరో కేసులో అంటే ఈడీ కేసుల్లో కూడా బెయిల్ వచ్చినట్లే. అందుకే ఈ కోణంలో ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చు.
పదిహేడు నెలల పాటు జైల్లో ఉన్న సిసోడియాకు కూడా సుప్రీంకోర్టు బెయిల్ వచ్చింది. వచ్చే వారంలోనే కేజ్రీవాల్ కూడా బెయిల్ వస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్ప



టికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సైజుకు.. నేతల్ని జైల్లో పెట్టిన సమయానికి పొంతన లేదన్న వాదన ఉంది.
వేల కోట్ల అవినీతి చేసిన వాళ్లు కూడా అంత కాలం జైల్లో ఉండలేదన్న భావన ప్రజల్లో వస్తోంది. కవిత కూడా మార్చి పదిహేనో తేదీన అరెస్టయ్యారు. మిగిలిన వారు అప్రూవర్లుగా మారితే బెయిల్ ఇచ్చేశారు. కవిత మాత్రమే జైల్లో ఉన్నారు.

## ఏపీలో ప్రాజెక్టుల పేర్ల మార్పు

**విజయవాడ,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్‌లోని 12 సాగునీటి ప్రాజెక్టుల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఉన్న పేర్లనే పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. వైఎస్సార్ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టును గోదావరి పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుగా, వైఎస్సార్ వేదాద్రి ఎత్తిపోతలను ముక్త్యాల ఎత్తిపోతలుగా మార్చింది. వరికపూడిశెల, సంగం బ్యారేజీ, తాటిపూడి రిజర్వాయర్, హంద్రీనీవా సుజల


స్రవంతి పేర్లనూ పునరుద్ధరించింది.

## జల్సాలకు పరిమితమై రాష్ట్ర అభివృద్ధి మరిచారు

- **ప్రాజెక్టుల్లో నీళ్ల నీటి నిల్వపై కేబినెట్ వేయడం విచిత్రం**
- **రేషన్ కార్డుల అర్హుల నిర్ణయానికి సబ్ కమిటీ అనాలోచిత నిర్ణయం**
- **కాంగ్రెస్ నిర్లక్ష్యంతో యాసంగి- ఖరీఫ్‌లోనే పొలాలు ఎండిపోయే పరిస్థితి**
- **మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

**హైదరాబాద్,మహానాడు:**
రాష్ట్రంలో పరిపాలన పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని.. ప్రభుత్వం నడపడంపై అవగాహన, బాధ్యత ఉన్నట్లుగా కనిపించడం లేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. జల్సాలకే పరిమితమై రాష్ట్ర అభివృద్ధిని మరిచినట్లు కనబడుతుందన్నారు. ప్రాజెక్టుల్లో నీళ్ల నీటి నిల్వపై కేబినెట్ వేయడం విచిత్రంగా ఉందన్నారు. ప్రపంచంలో ఇలాంటి పని కోసం సబ్ కమిటీ ఎక్కడా లేదన్నారు. ప్రాజెక్టుల ప్రోటోకాల్ ముందే నిర్ణయం చేసి ఉంటుందన్నారు.
రేషన్ కార్డుల అర్హుల నిర్ణయానికి సబ్ కమిటీ అనాలోచిత నిర్ణయమని.. తప్పించుకునేందుకు కాంగ్రెస్ దొంగబుద్ధి ప్రదర్శిస్తుందని విమర్శించారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కాళేశ్వరం పంప్‌హౌస్ నుంచి పంపింగ్ చేసి సాగునీరు అందించాలన్నారు. ఎగువ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకున్నా పంపింగ్ పంపింగ్ జరుపడం లేదని.. సుమారు 140 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని.. సోయి, అవగాహన లేక నీటిని ఎత్తిపోయడం లేదన్నారు.
ఎస్సారెస్పీ ఫేస్-2కి ఎందుకు నీళ్లు రావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రయోజనాలు పొందడంలేదన్నారు. లక్షల క్యూసెక్కుల నీటినంతా కాంగ్రెస్



సముద్రం పాలు చేస్తుందన్నారు. వరద పోయాక హడావుడి చేస్తే ప్రయోజనం ఉండదని.. ఒక్క ఒకరం ఎండినా ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. రైతాంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని.. హెలికాప్టర్లలో విహారయాత్రలు మాని ప్రాజెక్టుల పర్యటనలు చేయాలని హితవు పలికారు.
ప్రాజెక్టుల్లో గ్రౌటింగ్ సర్వసాధారణ ప్రక్రియని.. కాంగ్రెస్ నిర్లక్ష్యంతో యాసంగిలో పొలాలు ఎండినట్లు ఇప్పుడు ఖరీఫ్ లోనే ఎండిపోయే పరిస్థితి కనపడుతుందన్నారు. ఎన్‌డీఎస్‌ఏకి నివేదికలు పంపి.. అనుమతులు తీసుకోవాలని.. వర్షాలు ఆగి వరద రాకపోతే తెలంగాణ రైతుల ప్రాణాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ఎత్తిపోతల ప్రారంభించాలని.. రివ్యూ చేసి ఎత్తిపోతలు మొదలుపెట్టకపోతే రైతులకు ద్రోహం చేసినట్టేనన్నారు.
ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం జీవో 33తో నష్టం జరుగుతుందన్నారు. నేటివిటీ నిర్ణయం గుడ్డిగా చేసినట్లుందన్నారు. నష్టపోయిన వారితో కలిసి పోరాటం చేస్తామన్నారు. జీవోపై న్యాయ పోరాటానికి సైతం వెనుకాడమన్నారు. పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని.. పాత విధానాన్నే కొనసాగించాలని.. పాత బాసులను సంతృప్తి పరిచేందుకే రేవంత్ చేస్తున్న ప్రయత్నం ఇదని విమర్శించారు.

## శంకుస్థాపన

**28వ డివిజన్ ఎన్‌జిజిఓఎస్ కాలనీ సెంటర్ వద్ద సిసి రోడ్డు, డ్రైన్ కు శంకుస్థాపన చేసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి.**
**- గుంటూరు, మహానాడు**



5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 11, ఆగస్టు 2024

# లయన్ ది కింగ్ ఆఫ్ ది జంగల్

- **నాన్నా, సింహం గుంపుగా వస్తుంది.. పందులే రా గుంపుగా వస్తాయి**

– సూపర్ స్టార్ రజనీకాంత్ శివాజీ సినిమా డైలాగ్

ఇది ఎంత చెత్త డైలాగ్ అంటే! దీంట్లో కనీసం వీసమెత్తు వాస్తవం కూడా లేదు! అసలు ఈ ఉపమానం మనుగడలోకి ఎలా వచ్చిందో తెలియదుగానీ, సింహం ఒంటరిగా నడవదు! అది ఎప్పుడూ తన సహచరులతో గంపుగానే తిరుగుతుంది! సింహాల సమూహాన్ని ఇంగ్లీష్‌లో లయన్స్ ప్రైడ్ [#LionsPride] అని పిలవడం కద్దు!

మగ సింహం నేతృత్వంలో అవి అరణ్యంలో ఒక బృందం గానే వేటాడుతాయి. అన్నీ కలిసే ఆ ఆహారాన్ని ఆరగిస్తాయి! సింగిల్‌గా దాడి చేసే శక్తి, సామర్థ్యాలు కలిగి ఉన్నా, సింహం అలా చేయదు, సమయం చూసి పంజా విసురుతుంది!

ఒకరకంగా, ఈ సోలో థియరీ కాన్సెప్ట్ పెద్దపులి [Panthera Tigris]కి బాగా నప్పుతుంది! పులి అడవిలో ఒంటరిగానే తిరుగుతుంది! అది గిరి గీసుకొని తనకంటూ తాత్కాలికంగా కొంత ప్రాంతాన్ని [Territory] ఎంచుకొని అక్కడే జీవిస్తుంది! ఫిరమోన్ [Phiramone] అనే హార్మోన్ [Hormone]ను విసర్జిస్తూ వెళ్తూ పెద్దపులి తన ఏరియా సరిహద్దులను నిర్ణయించుకుంటుంది! ఆ పరిధిలో ఉన్న ఆడపులులు అన్నీ దాని సొంతం! తన భౌగోళిక హద్దులు దాటి వేరే పులి ఆ భూభాగంలోకి ప్రవేశిస్తే, ఇక భీకర యుద్ధమే! రెండిట్లో ఏదో ఒకటే బతికి ఉండాలి, రెండవది చచ్చి తీరాల్సిందే! పులి మాటేసి శత్రువు [Enemy] లేదా ఆహారం [Prey]పై ఆకస్మికంగా దాడి చేస్తుంది!

సరే, ఇవాళ ఫోకస్ కేవలం సింహం [Leo] మీదనే! మన దేశంలో గుజరాత్ రాష్ట్ర పరిసరాల్లో, గిర్ అభయారణ్యం [GirNationalPark]లో మాత్రమే సింహాలు ఎక్కువగా కనిపిస్తాయి. బైనామియల్ నామెన్క్లేచర్ [BinomialNomenclature] ప్రకారం ఆసియాటిక్ లయన్, ఫీలడీ [Felidae] కుటుంబానికి చెందింది. దీని శాస్త్రీయ నామం [ScientificName] పాంథెరా లియో [PantheraLeo]. శిష్ట వ్యావహారిక భాషలో మోటుగా, ఇది పిల్లిజాతికి సంబంధించింది అనొచ్చు!

సింహం రోజులో 16 నుంచి 20 గంటలు నిద్రపోతుంది! గగన వీధిలో డేగ రాజైతే, అడవిలో సింహం రారాజు! నిజం చెప్పాలంటే అరణ్యంలో సింహం కంటే పెద్దవి, బలమైనవి, తెలివైన జంతువులు ఎన్నో ఉన్నాయి! అంతెందుకు, పెద్దపులి,



హైనాలు సైతం ఫారెస్ట్‌లో తమదైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంటాయి! ఐనా, ఏ జంతువుకూ దక్కని గౌరవం, హొదా ఒక్క సింహానికి మాత్రమే దక్కింది!

ఐతే, సమూహంలో నడచినా మగ సింహం తనదైన రాజసాన్ని, ఠీవీని ప్రదర్శిస్తుంది! గుంపు మధ్యలో అది వ్యవహరించే తీరు, అనుసరించే వ్యూహాలు, అవలంభించే వైఖరి దాని నాయకత్వ లక్షణాలను ప్రస్ఫుటం చేస్తుంటాయి! అడవి అంతా నాదే అన్నట్లు, ఎక్కడైనా సంచరించడం సింహం ప్రధాన లక్షణం! మృగరాజు అడవిలో ఏ జంతువును ఐనా వేటాడి తింటుంది!

కానీ, దాన్ని మరే జంతువూ వేటాడలేదు! దట్ ఈజ్ ది పవర్ ఆఫ్ ది లయన్! ఒక రాజులాగే సింహం కూడా తన వారసుడిని ఎన్నుకుంటుంది! తాను ముసలిదై, తన ఆధిపత్యాన్ని కొల్పోతుంటే సమూహంలో మరొక సమర్థవంతమైన సింహానికి ఆ నాయకత్వ బాధ్యతలు అప్పగించి పక్కకు తప్పుకుంటుంది!

సింహం పోకడ లేదా ధోరణి [Attitude]లో రాజసం ఉట్టిపడుతుంటుంది! దిక్కులు పిక్కటిల్లే సింహగర్జన, గంభీరమైన నడక, శక్తివంతమైన పంజాదెబ్బ వాటికి మాత్రమే ఉండే విలక్షణమైన లక్షణాలు! ఇక, మగ సింహాల మొహాలపై ఉండే సహజమైన జూలు అచ్చం రాజులు ధరించే కిరీటాన్ని తలపిం చడం మరో ఆకర్షణ! అందుకే, అది చరారాజు, మృగరాజు, కింగ్ ఆఫ్దిజంగల్‌గా మశూర్.



**- సూరజ్ భరద్వాజ్**

# జగన్ రెడ్డి వ్యభిచారులకు, హంతకులకు నాయకుడు

- **టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్**

మంగళగిరి, మహానాడు:

కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్‌అండ్ కో ఫేక్ ప్రచారం మొదలు పెట్టారని.. చంద్రబాబు, లోకేష్‌లపై కావాలనే విష ప్రచారం చిమ్ముతున్నారని.. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన



కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నాడు వివేకాను చంపి గుండెపోటు అని బ్లూ మీడియాలో తప్పుడు ప్రచారం చేయించారు. దాన్ని చంద్రబాబు, టీడీపీలపై రుద్దారు. వివేకా హత్య, కోడి కత్తి నాటకం జగన్ డ్రామాలేనని సీబీఐ, ఎన్ఐలే తేల్చాయి. చంద్రబాబు ఎప్పుడూ పేదల పక్షాన ఉంటానని చెబితే దాన్ని వక్రీకరించి వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. లోకేష్ మాట్లాడిన దాంట్లో ముందు వెనుక కట్ చేసి దాన్ని దళితులపై తప్పుగా ప్రచారం చేశారు. వైసీపీ నేతలు మనుషులకు పుట్టారా? తప్పులకు పుట్టారా అనిపిస్తోంది. అంబేద్కర్ కంటే జగన్ పేరు కనపడేలా తాటికాయంత పెట్టుకున్నాడు. అంబేద్కర్ పేరు తీసేసి వైఎస్ఆర్ విదేశీ విద్యాకానుక అని పెట్టుకున్నాడు. దాంతో ఎవరికి కోపం వచ్చిందో జగన్ పేరును తొలగించారు.

అలాంటి పనులు చేయడాన్ని టీడీపీ తరఫున ఖండిస్తున్నాం. వారి మీద పార్టీ చర్యలు తీసుకుంటుంది. టీడీపీ పార్టీ అధికార ప్రతినిధిగా నేను ఖండించినా... ఒక దళితుడిగా జగన్ పేరును తొలగించడంపై ఆనందపడ్డా. జగన్ రెడ్డి వ్యభిచారులకు నాయకుడు. దువ్వాడ శ్రీనివాస్ కు నేను గార్ల్ ఫ్రెండ్ అంటూ ఒక మహిళ బయటకు వచ్చింది. ఆమెనే చెప్పింది దువ్వాడ ఆ మహిళ వ్యభిచారం చేస్తున్నట్లు. అంబటేమో ఓ మహిళతో తప్పుడు మాటలు మాట్లాడుతూ అడ్డంగా దొరికాడు. గోరంట్ల మాధవ్ న్యూడ్ కాల్ మాట్లాడుతూ దొరికాడు. ఇలాంటి వ్యభిచారులందరికి జగన్ రెడ్డి నాయకుడు. వ్యభిచారుల నాయకుడికి అంబేద్కర్ విగ్రహం పెట్టాడానికి అర్హత ఉందా?

డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరి చేసిన అనంత్ బాబుకు, బాబాయిన చంపిన అవినాష్ రెడ్డికి, డాక్టర్ సుధాకర్ ను రోడ్డుమీద ఈడ్చి ఈడ్చి చంపిన పెట్ల గణేష్ లాంటి నాయకులందరికి పెద్ద డాన్ జగన్. గంజాయి డాన్ జక్కంపూడి, డ్రగ్స్ డాన్ ద్వారంపూడి లాంటి వారందరికి జగన్ నాయకుడు. జగన్ కరుడు గట్టిన నేరస్తుడు..

వివేకానంద రెడ్డి విగ్రహం పెట్టి ఆ విగ్రహం మీద అవినాష్ రెడ్డి పేరు, జగన్ రెడ్డి పేరు వేసుకుంటే దానికి సునితారెడ్డి గాని ఒప్పుకుంటే అంబేద్కర్ విగ్రహంపై జగన్ పేరు వేసుకోవడానికి ఒప్పుకుంటాం. వివేకానందరెడ్డిని చంపింది వాళ్లే... చంపినోళ్లే పేరు వేసుకోవడం ఎంత పాపమో ఈ రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితుల మీద దాడులు, చంపేయడం, శిరోముండనాలు చేయడం, శవాలను ఇళ్లముందు విసిరేయడం, దళితుల 27 పథకాలను రద్దుచేయడం, పథకాలకు అంబేద్కర్ పేరును తీసేయడం.. ఇలా దారుణంగా అంబేద్కరిజంపై దాడి చేసిన ద్రోహి జగన్ మోహన్ రెడ్డి లాంటి వ్యక్తిని అంబేద్కర్ విగ్రహానికి జగన్ రెడ్డి దాత అని కొందరు సిగ్గులేకుండా అంటున్నారు. జగన్ రెడ్డి తాత రాజారెడ్డి డబ్బులు తెచ్చి పెట్టాడా? వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి డబ్బులు తెచ్చి పెట్టాడా?

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అంబేద్కర్ విగ్రహం కట్టారు. పక్క రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రూ. 146 కోట్లకు కడితే.. ఇక్కడ రూ. 400 కోట్లు కట్టారు. అంబేద్కర్ విగ్రహం పేరుతో కూడా రూ. 250 కోట్లు దోచుకున్నారు. దళితుల మీద జగన్ రెడ్డికి ప్రేమ లేదు. అంబేద్కర్ మీద గౌరవం ఉండి, దళితుల మీద ప్రేమ ఉంటే ఒక్క 8 అడుగుల విగ్రహం కూడా పులివెందులలో ఆయన ఇంటిముందు ఎందుకు పెట్టించలేదు ? కోనసీమకు అంబేద్కర్ పేరుపెట్టాలని చంద్రబాబు పవన్ కల్యాణ్, రాష్ట్ర ప్రజలంతా ఒప్పుకున్నా కాని జగన్ రెడ్డి ఒప్పుకోకుండా కుట్రకు తెరలేపి సొంత మంత్రి, ఎమ్మెల్యే ఇళ్లను తగలెట్టించాడు.

దళితులు, కమ్మవాళ్ల మధ్య విద్వేశాలు రెచ్చగొట్టాలని చూస్తున్న వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రానికి పట్టిన శని సాక్షి టీవీ, సాక్షీ పేపర్, వైసీపీ పార్టీ. వీళ్ల వల్ల రాష్ట్రానికి పెను ముప్పు ఉంది.. వీళ్లని రాష్ట్రాన్ని తరిమి కొట్టాలి. రాష్ట్ర బాగుకోసం 18 గంటలు పనిచేస్తున్న చంద్రబాబు, లోకేష్ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసుమోదు చేయాలి... కేసు నమోదు చేయుకుంటే ధర్నాకైనా దిగుతాం.

# చెరువు భూమిలో అక్రమ లేఅవుట్... కూల్చివేత


- **భారీ భద్రత మధ్య కూల్చివేతలు**
- **కోట్లలో విలువ చేసే చెరువును కాజేసే ప్రయత్నం**
- **చెరువు భూమిలో అక్రమ లేఅవుట్**
- **బహదూర్‌పురా ఎంఐఎం ఎమ్మెల్యే జోక్యం... అరెస్ట్**

రంగారెడ్డి,మహానాడు:

హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ఆక్రమణలపై ఉక్కుపాదం మోపేలా ప్రభుత్వ ఆస్తులు, కాలువలు, చెరువులను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు శివరాంపల్లి, రాజేంద్రనగర్‌లో అక్రమ లేఅవుట్‌ను గుర్తించారు, ప్రభుత్వ సర్వే రికార్డులు మరియు సర్వే నంబర్ ప్రకారం అది బుమ్రుద్దీన్ కౌలా చెరువుగా గుర్తించబడింది, హైడ్రా అధికారులు





ప్రొసీజర్‌ను అనుసరించి చెరువుపై ఉన్న లీగల్ నిర్మాణాలను కూల్చివేయడం ప్రారంభించారు.

అక్రమ లే అవుట్ యజమానికి మద్దతుగా వచ్చిన బహదూర్‌పురా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్‌ను ముందస్తు అరెస్ట్ చేశారు.

# డిప్యూటీ సీఎంకు “ఆప్తా” ఆహ్వానం

- **ఆగస్ట్ 30,31 తేదీల్లో అమెరికాలో ఆప్తా 16వ వార్షికోత్సవం**
- **జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్‌లో బిజినెస్ కాన్ఫరెన్స్**

విజయవాడ,మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ఈ నెల 30,31 తేదీల్లో అమెరికాలో జరిగే అమెరికన్ ప్రోగ్రెసీవ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) 16వ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం వచ్చింది. ఆప్తా ప్రతినిధుల బృందం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసి ఆహ్వానం అందచేశారు.

దీంతో పాటు ఆప్తా క్యాటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో 2025 జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో జరిగే గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ కు ఆహ్వానం



పలికారు. పదహారు సంవత్సరాల నుండి తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించారు.

ఈ బృందంలో అవనిగడ్డకు చెందిన ప్రవాస భారతీయులు “ఆప్తా” బిజినెస్ ఫోరమ్ చైర్ రమేష్ తూము (యూఎస్ఏ), ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థ చైర్మన్ దుట్టా ఉమా మహేశ్వరరావు ఉన్నారు.

# ఎంజీఎంలో ఆస్పత్రి ఆవరణలో శిశువును పీక్కుతిన్న కుక్కలు

వరంగల్ జిల్లా,మహానాడు:

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎంలో శుక్రవారం సాయంత్రం ఎమర్జెన్సీ వార్డు ముందు ఓ పసిగుడ్డును కుక్కలు



ఎక్కడి నుంచో తీసుకు వచ్చి పీక్కుతి న్నాయి. గమనించిన రోగుల బంధువులు వాటిని తరిమి శిశువును అత్యవసర విభాగానికి తీసుకువెళ్లారు.

అయితే, అప్పటికే కుక్కలు నడుము కింది భాగం తినడంతో చనిపోయినట్టు డాక్టర్లు చెప్పారు. బతికి ఉన్న శిశువును తీసుకు వచ్చి తిన్నాయా? లేక చనిపోయిన శిశువును తీసుకువచ్చాయా? అనేది తెలియాల్సి ఉంది. అత్యవసర విభాగానికి కొద్ది దూరంలోనే పిల్లల వార్డు కూడా ఉండడంతో అనుమా నాలు కలుగుతున్నాయి. గతంలో సైతం ఇలాంటి ఘటనలు జరిగాయి. శిశువు మృతదేహమును ఎంజీఎం మార్చురీలో భద్రపర్చారు. ఘటనపై ఎంజీఎం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అయితే, తమ హాస్పిటల్కు సంబంధించిన శిశువు కాదని, కుక్కలు బయటి నుంచి తీసుకువచ్చి ఉండవచ్చని సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు

# బీఆర్‌ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్

- **బీఆర్‌ఎస్‌కు కొమ్ముకాసిన ఐఏఎస్‌లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారు**
- **రేవంత్‌పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమే**
- **మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లు**
- **తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదు**
- **పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా?**
- **నేను అందరి మనిషిని**
- **మీడియాతో చిట్ చాట్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్**

హైదరాబాద్, మహానాడు:

కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉంది. కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసు. నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు. రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుండి కాంగ్రెస్ తో జరగబోయేది యుద్ధమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం.

బీఆర్ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం? సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా? కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్ లకూ నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ కు కొమ్ముకాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారు.

కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా లేకుండా పోయింది. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత చురగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సే.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తున్నాయి. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్ రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామం.

హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించింది. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలి. కాంగ్రెస్



లో లుకలుకలు మొదలైనయ్. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదు. కాంగ్రెస్ కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారు. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉంది.

పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా... ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రిబ్బన్ కటింగ్ చేశారు కదా? అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలి. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం?

వక్ఫ్ బోర్డు భూములకు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయి... పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకొస్తాయి. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయి.

నేను అందరి మనిషిని... కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను? పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదు. నా పార్లమెంట్ పరిధిలో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తా. రాష్ట్ర అధక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారు. హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 11, ఆగస్టు 2024







## ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగరాలి

### గుంటూరులో జరిగిన హర్ ఘర్ తిరంగా 3.0లో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

'ప్రతి ఇంట్లో మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడాలి. ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా హర్ ఘర్ తిరంగా 3.0 కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆవిష్కరిస్తున్న క్రమంలో గుంటూరులోని స్థానిక కలెక్టరేట్ సబ్ పోస్ట్ ఆఫీస్ లో పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని, ఈ సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలని ప్రజలను ఈ సందర్భంగా పెమ్మసాని కోరారు. కార్యక్రమం అనంతరం పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో అధికారులతో కలిసి పెమ్మసాని మొక్కలు నాటారు.

ఆ తర్వాత పోస్ట్ ఆఫీస్ అధికారులు మాట్లాడుతూ సంబంధిత అన్ని పోస్ట్ ఆఫీసుల్లో జాతీయ జెండాలను



కొనుగోలు నిమిత్తం అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి గారు, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ ఏపీ సర్కిల్ జగదీష్ పై, చీఫ్ పోస్ట్ మాస్టర్ ఏపీ సర్కిల్ డి ఎస్ వి ఆర్ మూర్తి, గుంటూరు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీగా జనసేన సభ్యత్వాలు చేయించిన

# వాలంటీర్లకు ఘన సత్కారం

**గుంటూరు, మహానాడు:**

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో లక్షకు పైగా చేయడం, ఉమ్మడి గుంటూరు జిల్లాలో 500 కు పైగా సభ్యత్వాలు చేసిన వాలంటరీలకు, వీర మహిళలలో ఎక్కువ శాతం సభ్యత్వాలు చేయించిన కొందరికి ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి మెమొంటోలు అందజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ 1000కి పైగా సభ్యత్వాలు చేయించిన వాలంటరీలకు చిరు సత్కారం చేశారు. విజయ్ శేఖర్, పాకనాటి రమాదేవి, ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ శిఖా బాలు, కొప్పుల కిరణ్ బాబు, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, బిట్రగుంట మల్లికా, చట్టాల త్రినాథ్, ఊస రాజేష్, తోట



రాజారమేష్, ఎస్కే కరిముల్లా, నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ కొత్త కార్యాలయం ప్రారంభం

**గుంటూరు, మహానాడు:**

గుంటూరు, బృందావన్ గార్డెన్స్ 2/3, స్పెన్సర్స్ బ్యాక్ సైడ్ లో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ నూతన



కార్యాలయం ప్రారంభోత్సవ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు, డిసిసి అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు లింగం శెట్టి ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, జన చైతన్య వేదిక అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి, జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది కోటేశ్వరరావు, డొక్కా దివ్య, ఎం జె ఎస్ ఎస్ నాయకులు పినపాటి మోహన్ రావు, పరంగి సత్యరాజు, రాష్ట్ర నాయకులుఅత్తోట జోసఫ్, ఏసీ లా కాలేజ్ కరస్పాండెంట్ గడ్డం ఎలీషా, రిటైర్డ్ డిఐజి బాలస్వామి, సీనియర్ నాయకులు రాధా మాధగారు, ప్రముఖ న్యాయవాదులు పరిసపోగు సునీల్, మహాకవి జాషువా కళాపీఠం కార్యదర్శి నూతక్కి సతీష్, క్రిస్టియన్ విభాగం రాష్ట్ర నాయకులు ఈరి రాజశేఖర్, వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ, మాజీ ఏజీపి సంకురి రాజారావు, రాష్ట్ర నాయకులు కట్టేపోగు ఉదయ భాస్కర్, వివిధ దళిత, బహుజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బైక్ రేసింగ్‌లపై ఎస్పీ చర్యలు భేష్

- **జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ**

**గుంటూరు, మహానాడు:**

"గంజాయి మత్తుపదార్ధాల వినియోగం విచ్చలవిడి బైక్ రేసింగ్ లపైన ఉక్కుపాదం మోపటంలో గుంటూరు ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ కృషి అభినందనీయమని, అలాగే ఈవ్ టీసింగ్ ర్యాగింగ్ అణిచివేసేందుకు ప్రత్యేక శ్రద్ద చూపాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ కోరారు.

గుంటూరు జిల్లా నూతన ఎస్పీగా గత నెలలో బాధ్యతలు స్వీకరించిన సతీష్ కుమార్‌ని రావిపాటి సాయి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో గుంటూరు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల గంజాయి అక్రమ రవాణా వినియోగం చాపకింద నీరులాగా విచ్చలవిడిగా జరిగేదన్నారు. తద్వారా రాష్ డ్రైవింగ్ బైక్ రేసింగ్ తో పాటు మత్తులో మహిళల పైన అఘాయిత్యాలు జరిగేవన్నారు. రోడ్డు ప్రమాదాలు నిత్యం జరగటంతో క్రైమ్ రేట్ పెరిగిపోయిందని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు అభద్రతాభావం నుండి ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారని అన్నారు.

- కిక్కిరిసిన టీడీపీ కేంద్ర కార్యాలయం
- కష్టాలు చెప్పుకున్న దివ్యాంగులు
- భూ సమస్యలు పరిష్కరించాలంటూ వైసీపీ బాధితులు
- ఉద్యోగాలు కల్పించాలంటూ నిరుద్యోగులు

## న్యాయం కోసం కన్నీళ్లతో

# పోటెత్తిన అర్జీదారులు

**మంగళగిరి, మహానాడు:**

గత పాలనలో నిండుకున్న కడగళ్ల కన్నీళ్లతో గుండెల నిండా బాధతో నేడు వినతులతో పోటెత్తారు అర్జీదారులు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీలు ఇచ్చేందుకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వందల సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన అర్జీదారులతో టీడీపీ కేంద్ర కార్యాలయం కిక్కిరిసింది. ఏడు పదుల వయస్సులో వచ్చిన పండుటాకులు నేతలకు తమ గోడు చెప్పుకోగా.. కదల్లేని దీనస్థితిలో ఉన్న తమ బిడ్డల దుస్థితిని చూపిస్తూ ఆదుకోవాలని తల్లిదండ్రులు విలపించారు.. కాళ్లు లేని దివ్యాంగులు, మాటలురాక చెవులు వినపడక తమ మౌన వేదనను పేపరులో వ్యక్తం చేస్తూ ఇంకోదరు.. తమ భూమిని కబ్జా చేశారంటూ వైసీపీ నేతల బాధితులు... తమకు అర్హత ఉన్నా పింఛన్ రాలేదని లబ్ధిదారులు, అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు, గ్రామాల్లో రోడ్లు లేవని, లైట్లు లేవని పల్లె వాసులు విన్నవించుకోగా.. తమకు ఇళ్లులేవని పేదలు.. ఉద్యోగాలు లేవని నిరుద్యోగులు.. తమకు కనీస జీతాలు ఇవ్వాలంటూ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు.. దీన స్థితిలో ఉన్నామంటూ ఆర్థిక సాయాన్ని అర్థిస్తూ పలువురు.. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు కల్పించాలని నేతలు ఇలా నేడు శనివారం వందల అర్జీలు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లు స్వీకరించారు.

ప్రతి అర్జీదారుని సమస్యను ఎంతో ఓప్పిగ్గా వింటూ తక్షణమే అధికారులు, నేతలకు ఫోన్లు చేస్తూ.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేశారు. వందల్లో వచ్చిన అర్జీలను సంబంధిత డిపార్ట్‌మెంట్‌లకు వెళ్లే విధంగా చూసి.. పరిష్కారానికి చొరవ చూపారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరించేలా సకాలం లోనే ఆ సమాచారం అర్జీదారునుకి చేరేలా చర్యలు తీసుకున్నారు.

- వైసీపీ రౌడీమూకల అరాచకాల వల్ల తన సొంత ఊరును వీడి భార్య బిడ్డలతో పాయరావుపేటలో తలదాచుకుంటున్నట్లు రాము నాయుడు వాపోయాడు గోలుకొండ తాహశీల్దార్ కె. వెంకటేశ్వరరావు, కృష్ణదేవిపేట ఎస్సై బీమ రాజులు వైసీపీ నేతలతో కుమ్మక్కై తమ కుటుంబంపై దౌర్జన్యం చేశారని.. అక్రమ కేసులు పెడతామని బెదిరించారని.. తమ భూమిని లాక్కుని అక్రమ కట్టడాలు కట్టారని.. వైసీపీ పాలనలో ఎన్ని వినతులు సమర్పించినా ఫలితంలేదని.. అక్రమ కట్టడాలను తక్షణమే నిలిపి తమకు న్యాయం చేయాలని నేటి గ్రీవెన్స్‌లో వాపోయాడు.
- గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో తన భూ రికార్డులను తారుమారు చేసి తనకు అన్యాయం చేశారని... గూంటూరు జిల్లా వట్టి చెరుకూరు మండలం కుర్నూతల గ్రామానికి చెందిన లింగాబత్తిని ఉమాలక్ష్మి వాపోయారు. తన తల్లి నుండి వచ్చిన భూమి కొట్టేయడానికి కుట్ర పన్నారని తనకు న్యాయం చేయాలని కోరారు.
- కడప జిల్లా బి.కొండూరు మండలం తుమ్మలపల్లె చేనేత సహకార సంఘంలో జరిగిన అవినీతి, అక్రమంగా లావాదేవీలకు సహకరించిన జిల్లా చేనేత అండ్ జౌళిశాఖ అధికారుల కేసును రీఓపెన్ చేసి చర్యలు తీసుకోవాలని రామసముద్రం గ్రామానికి చెందిన పోలిశెట్టి శ్రీనివాసులు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ(ఎన్‌యూడీఏ) ద్వారా గత ప్రభుత్వంలో సిమ్మెంట్ రోడ్డు నిర్మించినా తనకు నేటికి రూ. 75,00,000 బిల్లు రాలేదని...తనకు బిల్లులు మంజూరు చేయాలని డి. హిమాచలం రాజు నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
- కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం తిప్పనూరు గ్రామానికి చెందిన ఎస్. నాగరాజు విజ్ఞప్తి చేస్తూ.. తమకు పెద్దలనుండి వచ్చిన భూమికి వైసీపీ నాయకులు పట్టా పుస్తకాలు, టైటిల్ డిడ్ పుస్తకాలు రాకుండా అడ్డుకుంటున్నారని... తమకు పట్టా పుస్తకాలు ఇచ్చి సాయం చేయాలని కోరారు.



- వైసీపీ నేతలు తమ పొలం సరిహద్దు రాళ్లను ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారని అనంతపురం జిల్లా కల్యాణ దుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి గ్రామానికి చెందిన కళసా బసవరాజు వాపోయాడు. తమ భూమిని కబ్జా చేసి తమను ఇబ్బందులు పెడుతున్నారని... దయ చేసి వైసీపీ నేతల భూ కబ్జాలో ఉన్న తమ భూమిని విడిపించాలని బసవరాజు వేడుకున్నాడు.
- గతంలో వైసీపీకి ఓటు వేయలేదని తనకు అర్హత ఉన్నా పింఛన్ ఇవ్వలేదని... వృద్ధాప్యంలో తాను ఏ పనిచేసుకోలేకపోతున్నానని... తనకు పింఛన్ కల్పించి భరోసా ఇవ్వాలని నెల్లూరు జల్లా సైదాపురం మండలం గులిమిచెర్ల గ్రామానికి చెందిన పట్టాభిరామిరెడ్డి వాపోయాడు.
- కుమ్మరి కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల వారికి కుండలు తాయరీ, వాటిని విక్రయించుకొనేందుకు మండల మరియు మున్సిపాలిటీలలో శాశ్వత స్థలాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంఘం నేతలు నేడు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- అమరావతి రాజధాని నిర్మాణానికి షెడ్యూల్డ్ కులాల వారి నుండి భూ సమీకరణ ద్వారా తీసుకొన్న అసైన్డ్ భూములకు జనరల్ ప్యాకేజీ ఇప్పించి న్యాయం చేయాలని అమరావతి రాజధాని ప్రాంత ఎసైన్డ్ ఎస్సీ, ఎస్టీ రైతులు అర్జీని ఇచ్చారు.
- పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన మల్లిపూడి ప్రసన్నకుమార్ తండ్రి విజ్ఞప్తి చేస్తూ... తన కుమారుడు 100% దివ్యాంగుడని సదర్ సర్టిఫికేట్ ఉందని... ప్రభుత్వం పూర్తి పింఛన్ కల్పించాలని కోరారు.
- తాము జాతీయ వ్యవసాయ పంటల బీమా కార్యకర్తలమని.. 2007 నుండి 2020 వరకు విధుల్లో కొనసాగామని.. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1300మంది కార్యకర్తలను తొలగించి తమకు అన్యాయం చేసిందని.. దయ చేసి తిరిగి తమను అవుట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ బేసిక్ విధానంలో ఏదో ఒక శాఖలో ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు.
- వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ విధుల నుండి తొలగించబడిన 150 మంది నాన్ టీచింగ్ జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్స్ వంటి తొలగించిన ఉద్యోగులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వారు విన్నవించారు.
- తమ భూమిని తాము చదును చేసుకుంటుంటే వైసీపీ నేతలు మాపై రాళ్లతో దాడి చేసి ధర్మవరం ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి చొరతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని.. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన బాలునాయక్ వాపోయాడు. తమపై అక్రమ కేసులు తొలగించి తమపై దాడిచేసిన వైసీపీ అనుచరులను, సహకరించిన నేతలను శిక్షించాలని కోరారు.
- సువర్ణముఖి నదిపై ప్రతి పది కిలోమీటర్లకు ఒక ఆనకట్టకడితే ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో సుమారు 500 గ్రామాల రైతులకు తాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదని ఆనకట్టల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అరుసూరు వెంకటేశ్వర్లు కోరారు.
- ప్రకాశం జిల్లా దోర్నాల మండలం దోర్నాల గ్రామానికి చెందిన ఉన్నం రమణయ్య విజ్ఞప్తి చేస్తూ.. ఐదు లక్షలు చెల్లించి వంద రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపరుపై స్థిరాస్థి విక్రయ స్వాధీన అగ్రిమెంట్ రాసుకొన్న







తరువాత దుర్బుద్ధితో తాను కొన్న స్థలానికి కొంత కాలం తరువాత మంచిరేటు రావడంతో తనకు తెలియకుండా మరోకరికిఆ స్థలాన్ని అమ్మి రిజిస్ట్రార్ ఆఫిసులో వేరోకరికి నాగేళ్ల నారాయణ రిజిస్టర్ చేయించాడని.. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలని కోరాడు.

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 11, ఆగస్టు 2024

# టీడీపీ ప్రముఖులతో గొట్టిపాటి లక్ష్మి భేటీ



**దర్శి, మహానాడు:** దర్శిలోని వివాహ కార్యక్రమానికి విచ్చేసిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావును వారి స్వగృహంలో ప్రకాశం జిల్లా టీడీపీ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాగుంట శ్రీనివాసరెడ్డి (ఒంగోలు ఎంపీ), బీఎన్ విజయ్ కుమార్ (ఎమ్మెల్యే, సంతనూతలపాడు, తెనాలి), శ్రవణ్ కుమార్ (ఎమ్మెల్యే, తాటికొండ), డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి (ఎమ్మెల్యే,కనిగిరి), ఎలూరి సాంబశివరావు(ఎమ్మెల్యే, పర్చూరు), దామచర్ల సత్య(రాష్ట్ర టీడీపీ నేత), తదితరులు ఉన్నారు.






## 99 ఏళ్ల వయసులోనూ ఈత

### - మహీంద్రా

99 ఏళ్ల వయసులోనూ ఉత్సాహంగా ఈత కొడుతున్న కెనడా బామ్మ గురించి మహీంద్రా సంస్థల అధినేత ఆనంద్ మహీంద్రా ట్విటర్లో పంచుకున్నారు. "పారిస్ ఒలింపిక్స్లో యువ క్రీడాకారుల సత్తా చూశాం. కానీ 99 ఏళ్ల బెట్టీ బ్రస్సెల్ ఇంకా పోటీ పడుతున్నారు. జీవితాంతం 'ఒలింపిక్ స్థాయి మనసు' ఉండటం అవసరమని ఆవిడ వీడియో మనకు గుర్తుచేస్తోంది" అని పేర్కొన్నారు. బెట్టీ ఈతలో ఈ ఏడాది జనవరిలో ఒకేరోజు 3 రికార్డుల్ని బద్దలు కొట్టడం విశేషం.

## ఇది రాజ్యాంగం పైనే జరిగిన దాడి

### - మాజీ ఎంపీ మార్గాని భరత్

**విజయవాడ,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజలకే కాకుండా దేశంలో ఉన్న ప్రజలందరికీ దిక్సూచిలా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం



జరిగింది. అంబేద్కర్ ఇజాన్ని మేము నమ్మము, మేము పాటించము అని తెలుగుదేశం పార్టీ వాళ్లు స్టాండ్ తీసుకున్నారేమో చెప్పాలి. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఈ ఘటన మీద రెస్పాండ్ అయ్యి సమగ్ర విచారణ జరిపి ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలి.

## ఘనంగా కుప్పస్వామి చౌదరి విగ్రహం ఆవిష్కరణ

కారంచేడు గ్రామంలో జాగర్లమూడి కుప్పస్వామి చౌదరి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బిజెపి రాష్ట్ర



అధ్యక్షురాలు, ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి, డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.

- కారంచేడు, మహానాడు

## నోయిడాలో రేవ్ పార్టీ!

### - భగ్నం చేసిన యూపీ పోలీసులు



**నోయిడా:** నోయిడాలోని రేవ్ పార్టీని పక్కా సమాచారంతో యూపీ పోలీసులు భగ్నం చేశారు. ఆ వివరాలివి. పార్టీకి ఒక్కో అమ్మాయికి రూ. 500, జంటకు 800, అబ్బాయిలకైతే రూ. 1000 ఎంట్రీ ఫీజు. అదుపులోకి 39 మంది. విద్యార్థుల వయసు 16 నుంచి 20 ఏళ్ల మధ్య ఉన్నట్లు వెల్లడి. నోయిడా, సెక్టార్–39లోని సూపర్నోవా రెసిడెన్షియల్ సొసైటీలో శుక్రవారం రాత్రి పార్టీ. పక్కా సమాచారంతో రైడ్ చేసి అదుపులోకి తీసుకున్న పోలీసులు. పార్టీ నుంచి హర్యానా లేబుల్ మద్యం సీసాలు, డ్రగ్స్ స్వాధీనం. విద్యార్థులను వాట్సాప్లో పార్టీ కోసం ఆహ్వానించినట్టు విచారణలో వెల్లడి.

# ఐదేళ్లుగా సర్పంచులను జీరో చేసిన జగన్

- ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణాభివృద్ధి
- రాష్ట్ర సర్పంచుల సంఘ నాయకులతో పెమ్మసాని



**గుంటూరు, మహానాడు:**
'గ్రామాభివృద్ధికి సర్పంచులే కీలకం. అలాంటి సర్పంచ్ లను గడిచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం జీరో చేసింది. ఉపాధి హామీ పథకం నిధులను దారి మళ్లించి గ్రామాభివృద్ధిని నిర్వీర్యం చేసింది.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర సర్పంచుల సంఘం అసోసియేషన్ నాయకులతో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమావేశం అయ్యారు. సర్పంచుల ఇబ్బందులు, గ్రామాల్లోని సమస్యలు, దారి మళ్లిన నిధులు తదితర వివరాలపై ఈ సమావేశంలో చర్చించారు. పక్కదారి పట్టిన న.రె.గా (నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ స్కీం) నిధుల వివరాలు, గ్రీన్ అంబాసిడర్ల జీతాల భారం, స్థానికంగా చెరువులు కూడా బాగు చేసుకోలేని పలు సమస్యలను ఈ సందర్భంగా సర్పంచులు పెమ్మసాని దృష్టికి తీసుకు వచ్చారు. అధికారం చేతిలో ఉన్నా అభివృద్ధి చేసుకోలేకపోయామంటూ పలువురు సర్పంచులు వాపోయారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇక నుంచి అయినా నిధులను సమకూర్చాలని ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు కోరారు.

అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ నరేగా నిధులను ఉపయోగించుకునేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్, ఉపాధి హామీ పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులను, మ్యాచింగ్ ఫండ్స్ను అందిపుచ్చుకునేలా తీవ్రంగా కృషి చేస్తున్నామని వివరించారు. అలాగే పంచాయతీల్లో పనిచేసిన గ్రీన్ అంబాసిడర్ల జీతాలను పంచాయతీలపైనే భారం మోపిన జగన్ ప్రభుత్వం తీరును ఈ సందర్భంగా ఆయన తప్పు పట్టారు.

జగన్ ప్రభుత్వంలో పంచాయతీలు కనీస సౌకర్యాలకు కూడా ఖర్చు పెట్టుకోలేని స్థితిలోకి వెళ్లాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రెసిడెంట్ వైవిబి రాజేంద్రప్రసాద్ తోపాటు అన్ని జిల్లాల నుంచి సర్పంచులు పాల్గొన్నారు.

# తెలుగు రచనలు హిందీలోకి అనువదిస్తే.. తెలుగుకు ప్రాచుర్యం

- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- 'మహాశూన్యం' హిందీ అనువాదం ఆవిష్కరణ

**విజయవాడ, మహానాడు:**
తెలుగు రచనలు హిందీలోకి అనువదిస్తే.. తెలుగు భాషకు ప్రాచుర్యం పెరుగుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన 'మహా శూన్యం' కవితా సంకలనం హిందీ అనువాదాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

తెలుగులో రాసిన ఈ సంకలనాన్ని కవి, రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్



వెన్నా వల్లభరావు హిందీలోకి అనువదించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మహాశూన్యం కవితా సంకలనం సృష్టి, స్థితి, లయ గురించి మాత్రమే కాకుండా పర్యావరణం, మానవత్వం గురించి 50 కవితలు ఉన్నాయని ప్రశంసించారు.

తెలుగు పద్యాల్లో జాషువా ఘనాపాటి అయితే.. సమకాలీన కవుల్లో విజయభాస్కర్ తిరుగులేని కవి అని కొనియాడారు. తెలుగులో మరిన్ని మంచి కవితలు, కవులు రావాలని ఆకాంక్షించారు. గుమ్మా సాంబశివ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పేరిశెట్టి శ్రీనివాసరావు గ్రంథ సమీక్ష చేశారు. సాహిత్యాభిమాని గోళ్ల నారాయణరావు గ్రంథాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్లకోట వెంకట సుబ్బారావు, దుగ్గరాజు శ్రీనివాసరావు, జి.వి.పూర్ణచంద్, మద్దాల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యోన్మాదం కాదు, వైసీపీ రాజకీయ ఉన్మాదం

- అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం జరగదు
- అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య



**విజయవాడ,మహానాడు:**
మహానగరంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం, కష్టం జరగబోదని, అంబేద్కర్ విగ్రహాన్ని సాకుగా చూపి ఉన్మాద రాజకీయాలు చేయెద్దని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య వైకాపా మాజీ మంత్రులకు హితవు పలికారు.

శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర తాటికాయంత అక్షరాలతో అంబేద్కర్ విగ్రహాన్ని కించపరిచేలా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనే బారెడంత అక్షరాలను తొలగించారని, అది పెద్ద తప్పు కూడా కాదని చెప్పారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో పేర్లు మార్చారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్ విదేశీ విద్య గా మార్చుకున్నారని, ఎస్సీ ఎస్టీల కుల ధృవీకరణ పత్రాలపై ఆయన బొమ్మను ముద్రించుకున్నారని గుర్తు చేశారు.

వైకాపా పాలనలో దళితులపై జరిగిన హత్యలు, అత్యాచారాలపై కడుపు మండిన కొందరు వ్యక్తులు చేసిన చిన్న పనికి, ఏదో రాజ్యాంగ ద్రోహం జరిగినట్లుగా చేస్తున్న ప్రచారం మానుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతివనంలోని మూడు అంబేద్కర్ విగ్రహాలను మాయం చేసిన వైకాపా నాయకులకు అంబేద్కర్ గూర్చి మాట్లాడే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి ఇబ్బందీ కలుగ చేయదని, వైసీపీ ట్రాప్లో పడి దళితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాలకోటయ్య స్పష్టం చేశారు.

# వైఎస్ఆర్సీపీది రాజకీయ ఉన్మాదం

- కూటమి ప్రభుత్వానికి దళితుల అండను ద వైసీపీ ఓర్చుకోలేకపోతుంది
- విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి నష్టం జరగలేదు
- దళితుల్ని రెచ్చగొట్టే ప్రయత్నంలో వైసీపీ నీచరాజకీయాల్ని ఖండించాలి
- జగన్ పేరు తొలగింపు ఘటనకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు
- దర్శి కూటమి పక్షనేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ఆశయాల ప్రకారం నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనను రాష్ట్రంలోని దళితులంతా స్వాగతిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వ విధానాలకు ఎస్సీ, ఎస్టీలతోపాటు బీసీ వర్గాల మద్దతు పుష్కలంగా ఉంది. ఇలాంటి వాతావరణం నచ్చక వైఎస్ఆర్ సీపీ నీచ రాజకీయంతో ఉన్మాదానికి పాల్పడుతోందని దర్శి కూటమి పక్షనేత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్థానిక వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చేపట్టిన నిరసన ధర్నాపై ఆమె శనివారం గట్టిగా స్పందించారు. విజయవాడ మహానగరంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి నష్టం, కష్టం జరగబోదని, అంబేద్కర్ విగ్రహాన్ని సాకుగా చూపి ఉన్మాద రాజకీయాలు చేయొద్దని ఆమె హితవు పలికారు. అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఎవరో ఆగంతుకులు తొలగిస్తే.. ఆ ఘటనను ప్రభుత్వానికి ఆపాదించి విమర్శించడం సబబు కాదన్నారు.



అసలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం పట్టించుకోని బూచే పల్లి వంటి నేతలకు దళితుల గురించి, అంబేద్కర్ మహాశయుని గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. దళితులను రెచ్చగొట్టే ఇలాంటి ఉన్మాద రాజకీయాలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర జగన్ పేరు తాటికాయంత అక్షరాలతో ఉండటమనేది అంబేద్కర్ విగ్రహాన్ని కించపరిచేలా ఉందన్న సంగతిపై గతంలో దళిత నేతలే అక్కడ విమర్శ లేవనెత్తారని ఆమె గుర్తు చేశారు.

దళితుల మనోభావాలు దెబ్బతినేలా ఎవరూ వ్యవహరించరాదన్నారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నోపేర్లు మార్చారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్ విదేశీ విద్యగా మార్చుకున్నారని, ఎస్సీ, ఎస్టీల కుల ధ్రువీకరణ పత్రాలపై ఆయన బొమ్మను ముద్రించుకున్నారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో దళితులపై జరిగిన హత్యలు, అత్యాచారాలపై కడుపు మండిన కొందరు వ్యక్తులు చేసిన చిన్న పనికి, ఏదో రాజ్యాంగ ద్రోహం జరిగినట్టుగా చేస్తున్న ప్రచారం మానుకోవాలన్నారు. అమరావతిలోని అంబేద్కర్ స్మృతి వనంలోని మూడు అంబేద్కర్ విగ్రహాలను మాయం చేసిన వైసీపీ నాయకులకు అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి ఇబ్బందీ కలుగ చేయదని, వైసీపీ ట్రాప్ లో పడి దళితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 11, ఆగస్టు 2024

# బాలలపై యథేచ్ఛగా దాడులు!

- **హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆవేదన**



**గుంటూరు, మహానాడు:** బాలలపై యథేచ్ఛగా దాడులు చోటుచేసుకుం టున్నాయని, 2023 నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో లెక్కల ప్రకారం 1.62 లక్షల మంది బాలలు అనేక రకాలుగా దాడులకు గురవుతున్నా రన్నారు. ఇంకా... ఆ మాట్లాడుతూ అందులో 83 వేల మంది బాలల కిడ్నాప్ కేసులు కూడా ఉన్నాయి. 2021తో పోల్చు కుంటే ఇప్పుడు 7.5 శాతం బాలలపై దాడులు పెరిగాయి. బాలల పై కిడ్నాప్ లు ,బెదిరింపులు పెరిగాయి, ఫోక్సో కేసులు పెరుగుతున్నాయి... ఫోక్సో కేసులలో తీర్పులు కఠినంగా ఉన్నా, నేరాల తీవ్రత పెరుగుతుంది. బాలలపై జరుగుతున్న దాడులు, కారణాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలి, సమాజం బాలలకు రక్షణగా నిలవాలి. అవసరం ఐతే ఆర్టిఫీషి యల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి, బాలలపై జరుగుతున్న దాడులను నియంత్రించే విధానాన్ని ఉపయోగించాలి. ఎన్‌సీ ఆర్‌బీ రిపోర్ట్‌ల ప్రకారం నమోదయిన కేసులను కారణాలను అన్వేషించాలి. భవిష్యత్‌లో బాలలపై జరుగుతున్న దాడులను నియంత్రించాలి.

# ఇస్రో ఫ్రీ ఆన్‌లైన్ కోర్సులు

- **నేర్చుకుంటే జాబ్ గ్యారెంటీ!**

(తులసీరావ్)



**ఇస్రో:** ప్రస్తుత టెక్ వరల్డ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), మెషిన్ లెర్నింగ్ (ML) వంటి టెక్నాలజీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వీటి ఆధిపత్యం మరింత పెరగనుంది. ఏఐ, ఎంఎల్ విభాగాలపై పట్టు సాధించిన వారికి మంచి ఉద్యోగవకాశాలు లభిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ISRO) ఇస్రో, ఉచిత ఆన్‌లైన్ కోర్సును ఆఫర్ చేస్తోంది.

ఇస్రో AI, ML టెక్నాలజీపై ఐదు రోజుల ఫ్రీ ఆన్‌లైన్ కోర్సును ఆగస్టు 19 నుంచి ప్రారంభించనుంది. IIRS ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ కోర్సును ఆఫర్ చేస్తోంది. అంతరిక్ష రంగంలో సరికొత్త ఆవిష్కరణలే లక్ష్యంగా విద్యార్థులను ప్రోత్సహించనుంది. ఇస్రో 2017లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (IIRS) ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. అప్పటి నుంచి ఏటా ఒక్కో అంశంపై ఉచిత కోర్సును అందిస్తోంది. ఐఐఆర్ఎస్ ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను ఇస్రో 3,500 పైగా నెట్‌వర్క్ ఇన్‌స్టిట్యూట్‌లకు విస్తరించింది. జియోస్పేషియల్ టెక్నాలజీ, దాని అప్లికేషన్లలో కెపాసిటీ బిల్డింగ్‌ను ప్రోత్సహించడంలో ఈ ప్రోగ్రామ్ కీలకపాత్ర పోషిస్తోంది.

# పల్నాడును ఎండబెట్టిన ఘనుడు జగన్

- **ఎమ్మెల్యే జీవీ విమర్శ**

**వినుకొండ, మహానాడు:** కరవు నివారణ ప్రాజెక్టుకు తండ్రి పేరు పెట్టుకుని మరీ పల్నాడును ఎండబెట్టిన ఘనుడు మాజీ ముఖ్య మంత్రి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వం హయాంలోనే ప్రారంభించిన ప్రాజెక్టుకు కనీసం రూపాయి కూడా ఇవ్వకుండా, కిలోమీటర్ పని కూడా ముందుకు తీసుకుని వెళ్లకుండా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని మండిపడ్డారాయన. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టులన్నింటికీ పాతపేర్లు పునరుద్ధరిస్తూ, పల్నాడు కరవు నివారణ ప్రాజె క్టుకు వైఎస్ పేరును తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగిస్తున్నామన్నారు.

అత్యంత వెనకబాటుకు చిరునామాగా ఉన్న పల్నాడు ప్రాంతంలో నాలుగు జిల్లాల రైతులకు నీళ్లిచ్చే ఈ పథకానికి ఐదేళ్లు మోకాలడ్డారని... తండ్రి పేరు పెట్టుకుని కూడా పైసా పని చేయని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. పల్నాడు కరవు కష్టాలు తీర్చడానికి నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, అందులో పెన్నా- గోదావరి లింకింగ్ కీలకమని మొదట గుర్తిం చింది. ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారు. ఆ దిశగానే గత ప్రభుత్వం లోనే అన్ని ఏర్పాట్లు చేసి, కాంట్రాక్టర్లను నియమించి పనులు ప్రారంభించినా వాటిని మూలకు చేర్చిన వ్యక్తి జగన్ అన్నారు.

తర్వాత పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా జగన్ రెడ్డి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టుపై దృష్టి సారించడం సంతోషం కలగిస్తోందని, త్వరలోనే కరవు నివారణ ప్రాజెక్టు పూర్తి, పచ్చనిపల్నాడు స్వప్నం సాకారం అవుతోందనే నమ్మకం కలుగుతోందన్నారు. పల్నాడును కృష్ణా, గోదావరి జలాలతో సుభిక్షం




చేయాలనే చంద్రబాబు సంకల్పం అని అందుకు అను గుణంగా యుద్ధప్రాతిపదికన పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు.

# ఎఫ్ ఆర్ బీఎం పరిమితి దాటినా కేంద్రం రూ. 35 వేల కోట్లు ఇచ్చింది

- **రాష్ట్రాల అవసరాల దృష్ట్యా కేంద్రం నిధులు**
- **రూ. 25 వేల కోట్ల ఖర్చుతో హైదరాబాద్ రీజినల్ రింగురోడ్డును నిర్మిస్తున్నది**
- **ఎంపీల సంఖ్యను బట్టి నిధుల కేటాయింపు జరగదు**
- **వచ్చే పార్లమెంటు సెషన్ లో వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం**
- **ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డిని త్వరలో కలుస్తాం.**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్,** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పేరు తీసుకోలేదని చేస్తున్న విపక్షాల ఆరోపణలను ఖండిస్తున్నాం. రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్రాల అవసరాల దృష్ట్యా కేంద్రం నిధులు కేటాయిస్తుంది. కాంగ్రెస్ నాయకులు కేవలం రాజకీయం కోసమే మాట్లాడుతున్నారు.

తమ ఐడియాలు కాపీ కొట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. బడ్జెట్ బాగాలేదని వాళ్లే చెబుతున్నారు. అంటే వాళ్ల ఐడియాలు బాగోలేవనా? అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇచ్చామంటున్న విపక్షాలు.. తెలంగాణకు రూ. 40 వేల కోట్లు ఇప్పటికే ఇచ్చిందనే విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయం కాంగ్రెస్ మంత్రి భట్టి విక్రమార్క కూడా చెప్పారు.



తెలంగాణకు ఎఫ్ ఆర్ బీఎం పరిమితి దాటినా, గత ఆరు నెలల్లో కేంద్ర ప్రభుత్వం రూ. 35 వేల కోట్లు ఇచ్చింది.

విద్యుత్, పెన్షన్ల వంటి ఇబ్బందులు కలగకుండా ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చింది. రూ. 25 వేల కోట్ల ఖర్చుతో హైదరాబాద్ రీజినల్ రింగురోడ్డును నిర్మిస్తున్నది.

రాష్ట్రంలో ఎంపీల సంఖ్యను బట్టి నిధుల కేటాయింపు జరగదు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ మాదిరిగానే మిగతా రాష్ట్రాలకు నిధుల కేటాయింపులు జరిగాయి. కొన్ని రాష్ట్రాలు కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోలేకపోతున్నాయి. మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర నిధులను ఇతర పథకాలకు దారిమళ్లిస్తున్నాయి. MGNREGA స్కీమ్ కింద 90 శాతం నిధులు కేంద్రమే ఇస్తోంది. కాని కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాల మిగిలిన తమవాటా 10 శాతం నిధులను కూడా సరిగ్గా కేటాయించడం లేదు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 9,400 కోట్ల సర్వశిక్షా అభియాన్ నిధులు మురిగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వినియోగించుకోవడంలో విఫలమైంది. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది. స్వదేశీ స్ఫూర్తితో రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటోంది. దేశీయ ఉత్పత్తుల రూపకల్పనలో పెరుగు దలకు, సాంకేతికత, నాణ్యతతో కూడిన ఉత్పత్తులను మరింత పెంచుకున్నాం.

ఇప్పుడు రక్షణ రంగ ఉత్పత్తులను విదేశాలకు సైతం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగాం. ఎస్సీ ఉపవర్గీకరణకు అనుకూ లంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడం సంతోషకరం. వక్ఫ్ బోర్డు బిల్లు అనేది ముస్లింలకు వ్యతిరేమంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో 12 లక్షల మంది ముస్లింలు ఉన్నారు. వక్ఫ్ బోర్డుకు సుమారు రూ. 10 లక్షల ఎకరాల భూమి ఉంది. కాని వీటితో దేశ వ్యాప్తంగా వచ్చే ఆమ్దాని రూ. 190 కోట్లే.

కొన్ని రాజకీయ పార్టీలతో వక్ఫ్‌బోర్డును గుప్పిట్లో పెట్టుకుని పేద ముస్లింలకు అందాల్సిన నిధులు అందనివ్వడం లేదు. వక్ఫ్ బోర్డు అంశంపై జేపీసీ వేశారు. ఈ కమిటీలో డీకే అరుణ , ఎంపీ అసద్ ఉన్నారు. వచ్చే పార్లమెంటు సెషన్ లో వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పొందుతుంది. ముస్లింలకు లాభం జరుగు తుంది.

జుంటుపల్లి ప్రాజెక్టు గేట్లు గత ఐదేళ్ళుగా పనిచేయడం లేదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. చివరికి మా ఒత్తిడితో తక్కువ ఖర్చుతో జుంటుపల్లి ప్రాజెక్టు గేట్లను రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతు చేయించింది. లక్ష కోట్లతో మూసీ ప్రాజెక్టు కట్టడం కంటే ముందు ఎస్టీపీల నిర్మాణం చేపట్టాలి. రాష్ట్రంలో స్కూల్ ఫీజుల నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డిని త్వరలో కలుస్తాం.

## చివరి వినియోగదారుని వరకూ

# ఇసుక అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం

- **మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం, మహానాడు:** రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్ళే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక సరఫరా విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పి డి. నరసింహ కిశోర్, ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ , ముప్పిడి వేంకటేశ్వర రావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇంచార్జీ జెసి జి నరసింహులు, మైన్స్ ఏ డి ఎమ్. సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సి ఈ పుల్లా రావు, ఎస్ ఈ ఎస్. శ్రీనివాస రావు, డి ఎల్ ఎస్ ఏ సభ్యులు , లారీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ పాయింట్ వద్ద, 71 లక్షల మెట్రిక్ టన్నుల డి సిల్టేషన్ పాయింట్ ఉచిత ఇసుక అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసిపై కొంత ప్రజల్లో అపోహలు ఉన్నాయి, వాటినీ పరిష్కారం చేయాల్సి ఉందన్నారు. ఈ రంగంలో ఆధారపడ్డ వారి జీవన భృతి కూడా దృష్టిలో పెట్టు కున్నామని తెలిపారు. లారీ అసోసియేషన్ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే, ఒకటి రెండు నెలలు వేచి ఉంటే మీకు ప్రయోజనం చేకూరేలా సానుకూల నిర్ణయం ఉంటాయని తెలిపారు. అంత వరకు మీరు వేచి ఉండే దోరణి లో ఉండాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి డిమాండ్ రావడం వల్ల ఇసుక డిమాండ్ రావడం గుర్తించామన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధరలకు అనుగుణంగా వినియోగదారులకు ఇసుక అందించాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఉచిత ఇసుక రవాణా, చివరి వినియోగ దారులకు చేరే ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించి నట్టు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. కేవలం ఇసుక రవాణా ఖర్చులు మాత్రమే వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏ ఏ రీచ్ లలో ఎంత ఇసుక అందుబాటులో ఉంది అన్న విషయాన్ని



తెలియ చేస్తున్నట్లు, ఆమేరకు ట్రాన్స్పోర్ట్ సహకరించాలన్నారు. రాష్ట్రంలో అవసరమైనా ఇసుకలో ఎక్కువ మొత్తం ఇక్కడ నుంచే సరఫరా చెయ్యాల్సిన పరిస్థితి ఉందన్నారు. సమన్వయ లోపా లని అధిగమించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. బోట్స్ మ్యాన్ సొసైటి ద్వారా త్రవ్వకాలు జరిపేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు.

సచివాలయం ద్వారా వినియోగదారులు ఇసుకను బుక్ చేసుకుని తీసుకుని వెళ్ళే క్రమంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ లక్ష్యం ఉచిత ఇసుక పాలసీ విధానం లో పక్కదారి పట్టకూడదని పేర్కొన్నారు. స్టాక్ పాయింట్ వద్ద నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలని ఉంటాయని హెచ్చరించారు. మైనింగ్ శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేశామని, ప్రజలు సంతృప్తి చెందేలా ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి 8 రీచ్ లు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పేదలకు, ఇళ్ళ నిర్మాణం చేసే వారికీ ఇసుకని అందుబాటులోకి తీసుకుని వెళ్ళే క్రమంలో వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఉచిత ఇసుక వినియోగదారునికి అందించే క్రమంలో సమర్ధవంతంగా అమలు చేసే దిశలో సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి చర్చించడం జరిగిం దన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఉచిత ఇసుక విధాన అమలు తీరు, డిఎల్ఎస్ఎలో తీసుకున్న నిర్ణ యాలను వివరించారు. సమర్థవంతంగా ఇసుక రవాణా చేసేందుకు మూడు బృందాలు అధ్వర్యంలో రిజిస్ట్రేషన్, లోడింగ్, విజిలెన్స్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ఇసుక రీచ్ మేనేజర్‌గా ఇంచార్జీగా వ్యవహరిస్తు న్నట్టు తెలిపారు. రీచ్ ల వద్ద ఇసుక రవాణా ను ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మాత్రమే అనుమతి స్తున్నట్టు తెలిపారు.

జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పర్యవేక్షణా చేస్తున్నట్టు తెలిపారు. అనధికార 8.82 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు 14 కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. కార్యా చరణలో భాగంగా ఇరిగేషన్ ద్వారా 17 డిసల్టేషన్ పాయింట్స్ గుర్తించామని తద్వారా 1.83 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత అవుతుందని అన్నారు.

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రజల్లో ఉచిత ఇసుక రవాణా, లోడింగ్, తదితర అంశాలపై స్పష్టత లేకపోవడం వల్ల కొంత అపోహ ఉందన్నారు. వాహన రవాణా ఖర్చుల విషయంలో కూడా స్థిరమైన ధర నిర్ణయించాలన్నారు. పట్టా భూములలో ఇసుక విధానం పై మార్గదర్శకాలు జారీ కి సూచనలు చేశారు.

ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఇసుక రవాణా చేసే వాహనాల బరువు విషయం రహదారుల సామ ర్థ్యంకు అనుగుణంగా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇసుక రవాణా చేసే వాహనం వేచి ఉండే సమయం తగ్గేలా క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని కోరారు. మరిన్ని రీచ్ లు అందుబాటులోకి తీసుకుని రావడం, బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకి పెండింగ్ సొమ్ము చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇసుక వినియోగం దారులకు ఎటు వంటి ఇబ్బందులకు లేకుండా సరఫరా చెయ్యాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఉచిత ఇసుక సరఫరాపై ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుక లభ్యత ఉండాలన్నారు. ప్రభుత్వం ఏ ఆశయంతో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టిందో ఆ దిశగా ప్రజల్లోకి ఆ సందేశాన్ని తీసుకెళ్లాల యంత్రాంగం పని చేయా లని సూచించారు.

లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, టోల్ గేట్ ఫీజు, గ్రీన్ ట్యాక్స్ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి అవకాశాలు నేపథ్యంలో డిమాండ్‌కి అను గుణంగా ఇసుక ఉత్పత్తి పెంచాలన్నారు. ఆమేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర పాత్రికేయుల సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఇంచార్జి జేసీ, డిఆర్ ఓ జి. నరసింహులు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి వాసు, ముప్పిడి వెంటటేశ్వరరావు, సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాత్సవ, ఆర్ డి ఓ కె ఎల్ జ్యోతి, ఆర్ వి. రమణ నాయక్, ఇరిగేషన్ సీఈ పుల్లారావు, ఎస్ ఈ శ్రీనివాసరావు, మైన్స్ ఏడీ సుబ్రహ్మణ్యం, డీఎల్ఎస్ కమిటీ సభ్యులు తది తతులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 11, ఆగస్టు 2024

# ఎపిఈసెట్‌లో మొత్తం 20,969 సీట్లు భర్తీ

- ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్



**విజయవాడ,**

ఇంజనీరింగ్ రెండో సంవత్సరం ప్రవేశాలకు నిర్ధేశించిన ఎపిఈసెట్ 2024 తుదిదశ సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. గురువారం సీట్ల కేటాయింపును విడుదల చేశామని ఈ నెల 9 నుండి 13వ తేదీ లోపు విద్యార్దులు అయా కళాశాలల్లో వ్యక్తిగత అన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు కళాశాలలో కూడా నమోదు కావలసి ఉందన్నారు. తుదిదశ ప్రవేశాల అనంతరం 240 కళాశాలలలో 41922 సీట్లు ఉండగా , 20969 భర్తీ అయ్యాయన్నారు. 19 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 2181 సీట్లు ఉండగా 1823 మంది సీట్లు పొందారన్నారు. 221 ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 39741 సీట్లుకు గాను 19146 సీట్లు భర్తీ చేసామని గణేష్ కుమార్ వివరించారు. ఎపిఈసెట్ 2024 లో 32,881 మంది అర్హత సాధించగా, తుది దశ కోసం 2128 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 2098 మంది అర్హత పొందారు. అయితే తుది దశలో అడ్మిషన్లు పొందిన సంఖ్య 4,890గా ఉంది. కళాశాలల యాజ మాన్యాలు ఆగస్టు 14లోపు భర్తీ అయిన సీట్లు, విద్యార్ధుల వివరాలను సాంకతిక విద్యా శాఖకు పొందుపరచవలసి ఉందని కన్వీనర్ వివరించారు.

## విజయ్ పాల్‌తో పాటు సూత్రధారులు...

# పాత్రధారులను అరెస్టు చేయాలి

- పోలీస్ అధికారులైన సునీల్ కుమార్, సీతా రామాంజనేయులును వెంటనే సస్పెండ్ చేయాలి
- ఇప్పుడు న్యాయం జరగకపోతే న్యాయ, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం
- తన పేరున్న అక్షరాలపై జరిగిన దాడిని , మహానుభావుడైన అంబేద్కర్ పైన జరిగిన దాడిగా జగన్మోహన్ రెడ్డి చిత్రీకరించడం హాస్యాస్పదం
- రాష్ట్రంలో హింసను ప్రేరేపించే విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని రెచ్చగొట్టడం దారుణం
- తక్షణమే తన స్టేట్మెంట్ ఉపసంహరించుకొని, జగన్మోహన్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి
- ఉండి నియోజకవర్గ పరిధిలో మంచినీటి సరఫరాకు పైప్ లైన్ టెస్టింగ్ కంప్లీట్
- ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

**ఉండి,**

పోలీస్ కస్టడీలో నన్ను చిత్రహింసలకు గురిచేసిన కేసులో ప్రధాన పాత్రధారులైన విజయ్ పాల్, ఐపీఎస్ అధికారులైన సునీల్ కుమార్, సీతారామాంజనేయులుతో పాటు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేయాలని ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులైన పీవీ సునీల్ కుమార్, సీతారామాంజనేయులును వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కేసు గురించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కేసులో ఏమవుతుందని వారిలో ఉత్కంఠ నెలకొంది. ఒక మాజీ ఎంపీ, ప్రస్తుత అధికార పార్టీ శాసనసభ్యునికి ఇంత దారుణంగా అన్యాయం చేశారని అందరికీ తెలిసినప్పటికీ, ఇప్పుడు న్యాయం జరగకపోతే న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థపై కూడా ప్రజలకు పూర్తిగా నమ్మకం సన్నగిల్లే అవకాశముందని రఘురామకృష్ణం రాజు అన్నారు.

శనివారం ఉండి నియోజకవర్గ కేంద్రంలో ఆయన వివిధ అంశాలపై మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ కేసులో తప్పకుండా త్వరితగతిననే విచారణ పూర్తవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జరగాల్సిన అరెస్టులు జరుగుతాయని పరిపూర్ణ విశ్వాసం నాకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంది.

అందుకే వారు దేశంలోనే పేరు మోసిన క్రిమినల్ లాయర్ సిద్ధార్ధ లూత్రా ను తమ తరఫున వాదించేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి ఎంగేజ్ చేసుకున్నారంటే, ఈ సంఘటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ఎంత సీరియస్‌గా తీసుకుందో సూచిస్తోందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనుకునేవారు, లక్షలాదిగా నన్ను అభిమానించే, అభిమానులంతా నిన్న జరిగిన సంఘటన ఒక శుభవార్తగా భావించాలన్నారు.

నన్ను అభిమానించే వారికి, నా మేలు కోరుకునే మిత్రులకు, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. ఈ కేసులో నిజ దోషులు తప్పకుండా శిక్షింపబడతారనే పరిపూర్ణ విశ్వాసం నాకుందని ఆయన పేర్కొన్నారు.

### ఇంట్రీమ్ బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమైన విజయ్ పాల్

ప్రస్తుతం పరారీలో ఉన్న విజయపాల్ హైకోర్టులో ఇంట్రీమ్ బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఒక అబద్ధాన్ని చెప్పి నిజాన్ని, మరుగున పెట్టాలని విజయ పాల్ చేసిన ప్రయత్నం వృధా అయ్యింది. అతి దారుణంగా హింసించి, తమకేమీ తెలియదు అన్నట్టుగా వ్యవహరించడం విడ్డూరం. నా కాళ్లకు తగిలిన గాయాలను చూసి మెజిస్ట్రేట్ కంగారుపడి రెండు ఆసుపత్రుల నుంచి నివేదికలను తీసుకురావాలని ఆదేశించింది.

నా కాళ్లు పింక్ కలర్ లో ఉంటాయి. నన్ను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినప్పుడు, అరికాళ్లు పూర్తిగా రక్తపు చారికలతో కూడిన గీతలతో కనిపించగానే మెజిస్ట్రేట్, ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు, ప్రైవేట్ ఆసుపత్రిలోనూ చికిత్స చేయించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అయితే, అప్పటి సిఐడి చీఫ్ సునీల్ కుమార్ ఆయన బృందం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభావతిని ప్రభావితం చేసి తప్పుడు నివేదికను అందజేశారు.

ఒరిజినల్ రిపోర్ట్ లు నా వద్ద ఉన్నాయి. వాటిని నేను సబ్మిట్ చేశాను. ఫ్రాడ్ చేసిన పాల్ అండ్ అదర్స్ మా వద్ద ఉన్నంత సేపు ఏమీ కాలేదని, సికింద్రాబాద్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లే టైంలోనే ఏమైనా అయి ఉంటుందేమోనని వితండ వాదనను వినిపించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తన వద్ద ఉన్న ఆధారాలన్నింటినీ సమర్పించి విజయ్ పాల్ చేయాలనుకున్న మోసాన్ని ఎండ కట్టడం జరిగిందన్నారు.

తనకు జరిగిన అవమానాన్ని అంబేద్కర్ కు జరిగిన అవమానంగా చిత్రీకరించేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం తనకు జరిగిన అవమానాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు జరిగిన అవమానంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని రఘురామకృష్ణం రాజు తెలిపారు. విజయవాడలోని పిడబ్ల్యూడి గ్రౌండ్స్ లో గత ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ పేరుతో పాటే, ఆ విగ్రహాన్ని ఆవిష్కరించిన జగన్మోహన్ రెడ్డి పేరును కూడా తాటి చెట్టు అంతా అక్షరాలతో రాశారు.

ప్రపంచంలో ఎక్కడా కూడా విగ్రహావిష్కర్త పేరును ఇంత పెద్ద అక్షరాలతో రాసిన దాఖలాలు లేవు. రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ ఇటువంటి సాంప్రదాయం లేదు. అంబేద్కర్‌ను అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా ఆరాధించి, గౌరవిస్తారు. ఆయన బుద్ధిష్ట్ అయినప్పటికీ కూడా హిందువులు, క్రిస్టియన్లతో పాటు అన్ని మతాలకు చెందిన వారు అంబేద్కర్‌ను ఒక గొప్ప జాతీయ నాయకుడిగా గౌరవిస్తారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన వారైనా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా అంబేద్కర్‌ను పార్టీలకతీతంగా ప్రేమిస్తారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించినచోట జగన్మోహన్ రెడ్డి పేరును తాటి కాయంత అక్షరాలతో రాసుకున్నారు. ఆయన పేరుతో కూడిన అక్షరాలపై దాడి జరిగితే, తనకు జరిగిన అవమానాన్ని అంబేద్కర్ కు జరిగిన అవమానంగా ప్రజలను రెచ్చగొట్టే రీతిలో మాజీ ముఖ్యమంత్రి మాట్లాడడం సబబు కాదు. ఇది మంచి సంప్రదాయం కాదు. బ్యాడ్ టేస్ట్ అంటూ రఘురామ కృష్ణంరాజు మండిపడ్డారు.

తెలంగాణలో భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే 125 కోట్ల రూపాయలు ఖర్చుకాగా, విజయవాడలో ఏర్పాటు చేసిన విగ్రహం ఒకటి, రెండు అడుగులు ఎక్కువ ఎత్తులో ఉన్నంత మాత్రాన ఎందుకని 250 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయో వారికే తెలియాలి. జగన్ అనే అక్షరాలపై జరిగిన దాడిని, ఆ మహానుభావుడిపై జరిగిన దాడిగా చిత్రీకరిస్తూ సాక్షి దినపత్రికలో పుంకాను పుంకాలుగా వార్తలు రాయడమే కాకుండా, అందరితోనూ సమావేశాలు పెట్టించి, అంబేద్కర్ అభిమానుల్లో లేనిపోని అలజడి సృష్టించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని రఘురామకృష్ణం రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధ్యతాయుతమైన మీడియా రంగంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి అనే పేరు పై దాడి చేయడం ఏమిటని, ఎంతో కష్టపడి పనిచేసినందుకు ఇలా దాడి చేయడం సమంజసమేనా అని ప్రశ్నించాలి కానీ, ఆ మహానుభావుడి పై దాడి జరిగినట్లుగా చిత్రీకరించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమేనని అన్నారు.

ఇప్పటికైనా ప్రజలకు స్పష్టతను ఇవ్వాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డిపై ఉందని పేర్కొన్నారు . అంబేద్కర్ అభిమానులను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించే విధంగా జగన్మోహన్ రెడ్డి చేసిన తన స్టేట్మెంట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని రఘురామకృష్ణంరాజు డిమాండ్ చేశారు.

### ఉండి నియోజకవర్గంలో అనుకున్న పనులు అనుకున్నట్లుగానే కొన సాగుతున్నాయి

ఉండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనుకున్న పనులు అనుకున్నట్లుగానే కొనసాగుతున్నాయని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఇటీవల తుఫాన్, వరదలు , తరచూ కురిసే వర్షాల కారణంగా కొంత ఆలస్యం జరిగినప్పటికీ, అనుకున్న పనులన్నీ శరవేగంగా కొనసాగుతున్నాయి. మంచి నీటి సంఫరా కోసం పరిమళ దగ్గర నుంచి 12 కిలోమీటర్ల మేరకు లైన్ టెస్టింగ్ పూర్తయింది. గతంలో ఒక దగ్గర బుల్డోజర్ తో పనులు చేస్తుండగా రెండు, మూడు పైపులైను పక్కన పెట్టడం జరిగింది.

తొలగించిన పైప్‌లైన్లను యధావిధిగా అమర్చి పరీక్షించాం. ఆగస్టు 15 నాటికి తొలుత మంచి నీటిని సరఫరా చేయాలని భావించాం. కానీ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పనులు కాసింత ఆలస్యం కావడంతో ఈ నెలాఖరు నాటికి నియోజకవర్గ పరిధిలోని దాదాపు 55 హ్యాబిటేషన్లకు మంచినీటి సరఫరాను చేయడం జరుగుతుంది. అయితే ముందుగా చెప్పినట్టుగానే ఆగస్టు 15వ తేదీన మంచినీటి సరఫరాను ప్రారంభిస్తున్నప్పటికీ, లబ్ధిదారులు మాత్రం పొరుగు నియోజకవర్గమైన గనపవరం



మండలంలోని మూడు గ్రామాల ప్రజలని తెలిపారు.

ఈ నెలాఖరున కొన్ని గ్రామాలకు, డిసెంబర్ చివరి నాటికి 80 హ్యాబిటేషన్లకు మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రఘురామకృష్ణం రాజు వెల్లడిం చారు. మంచినీటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఆయన స్వయంగా రాలేకపోతే, వర్చువల్ గానైనా పెద్దలు చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా మంచినీటి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు .

### డ్రైన్లు, కాలువలలో పూడికతీత పనులు ప్రారంభం

ఉండి నియోజకవర్గ పరిధిలోని డ్రైన్లలో రెండు నుంచి మూడు అడుగుల మేర మట్టి పేరుకు పోయిందని, డ్రైన్లు, కాలువలలో పూడికతీత పనులను ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించనున్నట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. 1979లో అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి హయాంలో డ్రైన్లలో పూడిక తీత పనులను చేపట్టారని, అప్పటినుంచి వాటిని పట్టించుకోలేదన్నారు.

ఇప్పుడు మళ్లీ డ్రైన్లలో పూడిక తీత పనులను చేపడితే మరో అయిదారేళ్ల పాటు వాటిని పట్టించుకోవలసిన అవసరం లేదు. తొలుత జువ్వలపాలెం నుంచి కలవపూడి వరకు ప్రధాన డ్రైన్‌లో మట్టి పూడిక తీత పనులను చేపట్టడం జరుగుతుంది. ఆ తరువాత ప్రధాన డ్రైన్లలో పూడికతీత పనులను కొనసాగిస్తాం. ప్రజలు, స్థానిక రైతుల సహకారంతో పాటు, తమ వద్ద ఉన్న ఫండ్స్‌తో ఈ పనులను చేపట్టడం జరుగుతుంది.

ఇప్పటివరకు ప్రభుత్వం డ్రైన్లలో పూడికతీత పనులను చేపట్టలేదు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన నియోజకవర్గ పరిధిలో తొలుత కాలువలు, డ్రైన్లలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకుతో పాటు, కిక్కిసా వేర్లను తొలగించడం జరిగింది. మూడు నెలల వ్యవధిలో అన్ని డ్రైన్లో పూడికతీత పనులను పూర్తి చేస్తామని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. కాలువలలో ఉన్నంతగా నీటి ప్రవాహం, డ్రైన్లలో ఉండడం లేదని స్థానికులు నాకు పదే పదే ఫిర్యాదు చేశారు.

చేపల చెరువుల నుంచి నీటిని డ్రైన్లలో వదిలితే, నీటి ప్రవాహం నెమ్మదిగా వెళుతుందని చెప్పారు. స్థానిక ప్రజలు, రైతుల కోరిక మేరకు డ్రైన్లలో పూడిక తీత పనులను చేపట్టి మరో ఐదు నుంచి 10 ఏళ్ల పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు రఘురామకృష్ణంరాజు తెలిపారు.

### ఉండి పార్క్ అభివృద్ధి చేశాం... తరువాత ఆకివీడు పార్క్ అభివృద్ధి చేస్తాం

ఉండి పట్టణ కేంద్రంలోని అబ్బయ్య రాజు పేరిట ఉన్న పార్కును అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, రెండవ దశలో ఆకివీడులోని కాటన్ పార్క్ అభివృద్ధి చేస్తామని రఘు రామకృష్ణంరాజు తెలిపారు. ఆకివీడు పార్కు అభివృద్ధి కోసం అవసరమైతే టూరిజం కార్పొరేషన్ సహాయ సహకారాలను తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలకోడేరు పాఠశాలను ఆగస్టు 15వ తేదీన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మైదానాలను అభివృద్ధి చేసి క్రీడా ప్రాంగణాలుగా తీర్చేదిద్దే ప్రక్రియ శరవేగంగా కొనసాగు తుందన్నారు.

ఈ నెల 15వ తేదీన చాలా ప్రభుత్వ పాఠశాలలలోని క్రీడా ప్రాంగణాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 5వ తేదీ నాటికి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న 24 పాఠశాలలను పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుంది. ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదాన సౌకర్యం ఉండాలన్నారు. ప్రభుత్వ నుంచి చిల్లి గవ్వ ఆర్థిక సహాయం ఆశించకుండా ఉండి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలోని క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసినట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు.

### చంద్రబాబు ఆశయాలను ఆశించిన దాని కంటే వేగంగా అమలు చేద్దాం

ప్రజలు భాగస్వాములై మనల్ని మనమే అభివృద్ధి చేసుకోవాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను ఆశించిన దాని కంటే వేగంగా పూర్తి చేద్దామని రఘురామ కృష్ణంరాజు పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం పేరుతో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు.

ఇప్పుడు జన్మభూమి 2.0 పేరుతో ఆయన పిలుపు ఇవ్వడం కంటే 45 రోజుల ముందే, అదే స్ఫూర్తితో ఉండి నియోజకవర్గంలో ప్రజలు, నా మిత్రుల సహకారంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నాం. డిసెంబర్ నాటికి అన్ని కార్యక్రమాలను పూర్తి చేస్తామని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.

ఉండి నియోజకవర్గ పరిధిలోని నాలుగు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. విద్యార్థులకు రక్షిత మంచినీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్లు, బాత్రూమ్లలో నీటి వినియోగానికి ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణంతోపాటు, విద్యార్థులకు మంచాలు, పరుపులు, ఫ్యాన్‌లను అందజేయడం జరిగిందన్నారు. సిమెంటు పనులే వర్షాల కారణంగా కాస్త ఆలస్యం అయ్యాయని తెలిపారు. జిల్లా యంత్రాంగంతో పాటు, ఎమ్మార్వో, ఎండిఓ, అగ్రికల్చర్ అధికారులు, పోలీసు సిబ్బంది కలిసి ఒక టీంగా పనిచేస్తున్నామని రఘురామ కృష్ణంరాజు వివరించారు.

### మోడల్ నియోజకవర్గంగా ఉండిని తీర్చి దిద్దుతా

ఉండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసినప్పుడు ఆదేశించారన్నారు.

రాజుగారు.. మీకు ఏ సహాయం కావా లన్నా నన్ను అడగండి అని ఆయన నాకు చెప్పారని, ఆర్థికంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా అని ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని ముఖ్యమంత్రికి మాట ఇచ్చానని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అవసరమైనప్పుడు ముఖ్యమంత్రిని కలిసి అడగనున్నట్లు తెలిపారు. ప్రజలు మంచి వాళ్లని అభివృద్ధి పనులను చేస్తామంటే ముందుకు వచ్చి సహాయ, సహకారాలను అందిస్తారన్నారు. ఉండి నియో జకవర్గాన్ని ఒక టెస్ట్, షోకేస్‌గా నిరూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

## నిజం చెప్పినందుకు చంపాలని చూశారు

ప్రస్తుతం వైకాపాలో రాజీనామాల పర్వం కొనసాగుతుందని, ఇదే నిజాన్ని నేను నాలుగేళ్ల ముందే చెప్పినందుకు నన్ను చంపాలని చూశారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అళ్ల నాని వైకాపాకు రాజీనామా చేయడమే కాకుండా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ధర్మాన ప్రసాదరావు పార్టీకి రాజీనామా చేశారు. దొరబాబు , జనసేన పార్టీలో చేరారు.

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కూడా వీరి బాటలోనే పయనించనున్నారు. క్షవరం అయితే తప్ప వివరం తెలియదన్నట్లుగా ఓడిపోయిన తర్వాత వీరంతా రాజీనామాలు మొదలుపెట్టారు. నేను నాలుగేళ్ల క్రితమే ఈ విషయం చెప్పాను. అప్పుడు జగన్మోహన్ రెడ్డి వాస్తవ పరిస్థితులను గ్రహించలేదు. భూకంపం వస్తుందంటే జియో లాజికల్ డిపార్ట్మెంటైన కనుక్కోవడంలో విఫలమవుతుందేమో కానీ కుక్కలు, ఎలుకలు పసి కడతాయి.

అలాగే నేను పార్టీలో నెలకొనబోయే సంక్షోభాన్ని ముందే ఊహించి హెచ్చరించాను. నిజం చెప్పిన నన్ను చంపాలనుకున్నారు. పాల్, సునీల్ తో కలిసి నాపై ఆ ప్రయోగాన్ని చేశారు. అలాగే నిజం మాట్లాడినందుకు నన్ను డిస్ క్వాలిఫై చేయాలని పిచ్చి పిచ్చి వేషాలు వేశారు. నా మాట పెడచెవిన పెట్టినందుకు ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారు. వైకాపా ఖాళీ అయ్యే ప్రమాదం నెలకొంది.

మంగళగిరిలోని పార్టీ కార్యాలయాన్ని ఎత్తేస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాలలో స్తబ్దత, పార్టీ నాయకులలో నిస్సత్తువ నెలకొంది. చేసుకున్న వారికి చేసుకున్నంత అన్నట్టుగా పరిస్థితి తయారైంది. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కామ్మంటే, ప్రతిపక్ష నేత హోదా ఇస్తే కానీ రానని జగన్మోహన్ రెడ్డి అంటున్నారు. అసెంబ్లీకి హాజరుకాకపోతే ఆ పక్కన ఇంకా ఎంతమంది మిగులుతారో తెలియదు.

ఇటీవల అసెంబ్లీలో కలిసినప్పుడు ఒక సహచర ఎమ్మెల్యేగా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడిగా శాసనసభ సమావేశాలకు హాజరు కావాలని నేను, జగన్మోహన్ రెడ్డికి సూచించానని రఘురామకృష్ణంరాజు తెలిపారు. అసెంబ్లీకి హాజరైతే జగన్మోహన్ రెడ్డికి మాట్లాడేందుకు ఎందుకు అవకాశం ఇవ్వమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇటీవల ఎక్కడో మాట్లాడుతూ వ్యాఖ్యలు చేయడం చూశామన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 11, ఆగస్టు 2024

## 'మిస్టర్ బచ్చన్' మాస్, యాక్షన్ పరంగా ధమాకా ప్లస్‌లా వుంటుంది: టి.జి.విశ్వ ప్రసాద్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో హ్యుజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ప్రతిష్టాత్మకమైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ ఈ సినిమాని నిర్మించారు. ఇందులో రవితేజకు జోడిగా భాగ్యశ్రీ బోర్సే నటించింది. మిస్టర్ బచ్చన్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రవితేజ, మీ కాంబినేషన్ లో ఇది మూడో సినిమా. ధమాకా రేంజ్ లో సక్సెస్ అవుతుందని భావిస్తున్నారా?**

రవితేజ గారితో సిరిస్ అఫ్ మూవీస్ చేస్తాం. హరీష్ శంకర్ తో కొంతకాలంగా ట్రావెల్ అవుతున్నాం. రవితేజ గారు, హరీష్ లది వెరీ క్రేజీ కాంబినేష్. ఇందులో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ వున్నాయి. ఎంటర్ టైన్మెంట్, మాస్, యాక్షన్ ఎపిసోడ్స్ పరంగా మిస్టర్ బచ్చన్ ధమాకా ప్లస్ లా వుంటుంది. ఇది కంప్లీట్ మాస్ ఎంటర్ టైనర్ మూవీ.

**ఆగస్ట్ 15కి రావాలని ముందే అనుకున్నారా?**

సినిమా స్టార్ట్ చేసినప్పుడే మే, జూన్ లోగ పూర్తి చేయాలనేది ప్లాన్. రిలీజ్ డేట్ అన్నది షెడ్యుల్ ప్రకారం ప్లాన్ ఇవ్వాలని అనుకున్నాం. ఒరిజినల్ గా ఆగస్ట్ 9 రిలీజ్ డేట్ అనుకున్నాం. అయితే మా సాంగ్స్ షూటింగ్ పూర్తి కాకపోవడంతో మొదట్లో డేట్ ఇవ్వలేదు. పుష్ప స్లాట్ క్లియర్ అవ్వడంతో ఆగస్ట్ 15 ది బెస్ట్ అని డేట్ ఇవ్వడం జరిగింది. ఆగస్ట్ 15కి రెండు పెద్ద సినిమాలు మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ వున్నాయి. ఈ రెండికి ఎలాంటి ప్రాబ్లమ్ వుండదు. రెండికి బెటర్ అవుట్ పుట్ ఈ సీజన్ లో వస్తుంది. లాంగ్ వీకెండ్ ప్లస్ అవుతుంది.

**మిస్టర్ బచ్చన్ మీరు అనుకున్న బడ్జెట్‌లో అయ్యిందా ?**

రవితేజ గారు, హరీష్ శంకర్ గారి క్రేజీ కాంబినేషన్ లో వచ్చే సినిమా ఎంత గ్రాండ్ గా ఉండాలో అంత గ్రాండ్ గా తీశాం. మేము అనుకున్న బడ్జెట్టే అయ్యింది.

**హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకోవడానికి కారణం?**


ఇట్స్ డైరెక్టర్స్ కాల్. భాగ్యశ్రీ బోర్సే చాలా చక్కగా పెర్ఫార్ చేశారు.

**రవితేజ గారితో మరో సినిమా చేసే ప్లాన్ ఉందా?**

ఒక నెంబర్ అంటూ అనుకోలేదు. రవితేజతో కంటిన్యూగా వర్క్ చేస్తూనే వుంటాను.

**మిస్టర్ బచ్చన్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి.. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ గురించి?**

మిక్కీ, హరీష్ కి ఎక్స్ ట్రార్డినరీ సింక్ వుంది. వాలిద్దరూ కూర్చుని సినిమాని ఎలాంటి మ్యూజిక్ కావాలో అంత గ్రాండ్ అవుట్ పుట్ తీసుకొచ్చారు. పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది.



## 'డబుల్ ఇస్మార్ట్'కు ఎ సెన్సార్ సర్టిఫికేట్

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాధ్, ఉస్తాద్ రామ్ పోతినేని హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్'. అన్ని చోట్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్న ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు రెట్టింపు అయ్యాయి. తాజాగా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఏ సర్టిఫికెట్ పొందింది. డబుల్ ఇస్మార్ట్ ఏ సర్టిఫికేట్ ఇంటెన్స్ యాక్షన్ సీన్స్, కమర్షియల్ ఎట్రాక్షన్స్ ని హైలైట్ చేస్తుంది. 2 గంటల 42 నిమిషాల రన్ టైం గల ఈ మూవీ డైనమిక్, గ్రిప్పింగ్ నెరేటివ్ తో ప్రేక్షకులను అద్భుతంగా అలరించనుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ ఫస్ట్ హాఫ్‌లో ది బెస్ట్, క్లైమాక్స్ ట్విస్ట్ ఆడియన్స్ ఆశ్చర్యపరిచేలా చేయనుంది, క్లైమాక్స్ ఎక్స్ ట్రార్డినరీ, మెమరబుల్ గా ఉండబోతోంది. మాస్ అప్పీల్, ఇంటెన్స్ యాక్షన్, ఎంటర్ టైన్మెంట్ తో డబుల్ ఇస్మార్ట్ కంప్లీట్ కమర్షియల్ ప్యాకేజీగా వుంటుంది. ట్రైలర్‌లో రామ్ పోతినేని ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో అరదగొట్టారు. సంజయ్ దత్ పవర్ ఫుల్ ప్రెన్స్ సినిమాకి మరింత వాల్యూని యాడ్ చేసింది. వారి ఫేస్ అఫ్ మెయిన్ హైలైట్‌గా వుండ బోతోంది. రామ్, కావ్య థాపర్ మధ్య రొమాంటిక్ ట్రాక్ యూత్ అండ్ ఆడియన్స్ ను ఆకర్షించేలా సెట్ చేయబడింది. అలీ కామిక్ క్యారెక్టర్ సినిమా ఎంటర్ టైన్మెంట్‌ని మరింత ఎలివేట్ చేయనుంది. ఈ ఎలిమెంట్స్‌తో పాటు మణి శర్మ రూపొందించిన ఆల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది.

## మనసు ఇచ్చిన పిల్లా.. మాట తప్పితే ఎల్లా' 'బేబీ' టీమ్

ప్రస్తుత ట్రెండ్‌లో సినిమా పాటలతో పాటు మ్యూజికల్ ఆల్బమ్స్ కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే అనేక ఫోక్ సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా మరో కొత్త ఫోక్ సాంగ్ ప్రేక్షకులను పలకరించ బోతోంది. 'మనసు ఇచ్చిన పిల్లా.. మాట తప్పితే ఎల్లా' అనే క్యాచీ టైటిల్‌తో ఈ పాటను రూపొందించారు. మంగళవారం ఈ సాంగ్ పోస్టర్‌తో పాటు పాట ప్రోమోను రీసెంట్‌గా 5 ఫిల్మ్ ఫేర్ అవార్డులను అందుకున్న 'బేబీ' మూవీ టీమ్ విడుదల చేసి టీమ్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సాంగ్‌లో ప్రముఖ ఫొటో జర్నలిస్ట్ శ్యాం కుమార్ రావుట్ల లీడ్ రోల్ చేశారు. పులి పూజా ఫిమేల్ లీడ్‌గా నటించారు. రాజేష్ మిట్టపల్లి, రవి వడపల్లి కలిసి దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సర్ రమేష్ తుడిమిల్ల సాంగ్ కంపోజ్ చేశారు. నరేష్ పుట్టల నిర్మించారు.




## 'మా'కు విష్ణు మంచు 10 లక్షలు విరాళం

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు విష్ణు మంచు తన కూతురు ఐరా విద్యా మంచు పుట్టిన రోజు సందర్భంగా పది లక్షల విరాళాన్ని ప్రకటించారు. అసోసియేషన్‌లో ఆర్ధికంగా వెనుకబడిన కళాకారుల సంక్షేమం కోసం పది లక్షలు విరాళంగా అందించారు. కళాకారులకు సహాయం చేయడం, వారికి అవసరమైన సపోర్ట్, సంరక్షణ అందేలా చేయడం కోసం ఈ మొత్తాన్ని వెచ్చించనున్నారు. గత మూడు సంవత్సరాలలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ విష్ణు నాయకత్వంలో అద్భుతమైన అభివృద్ధిని సాధించింది. మా భవనంపై విష్ణు మంచు ఫోకస్ పెట్టారు. ఇక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మెంబర్లు, సినీ ఆర్టిస్టుల మీద సోషల్ మీడియాలో వచ్చే అసత్యపు కథనాలు, ట్రోలింగ్‌ను కట్టడి చేసేందుకు నడుంబిగించారు. నటులు, వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని కొంతమంది యూట్యూబర్‌లు పోస్ట్ చేసిన అసభ్యకరమైన, అవమానకరమైన కంటెంట్‌ను తీసి వేయించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. విష్ణు చేపట్టిన ఈ చర్యలను ఇతర ఇండస్ట్రీలకు చెందిన ఆర్టిస్టులు కూడా ప్రశంసించారు. విష్ణు తీసుకున్న ఈ నిర్ణయాత్మక చర్య అతని నాయకత్వానికి ప్రతీకగా నిలిచింది.



## 'ఆయ్' ట్రైలర్ ఎన్టీఆర్‌గారికి బాగా నచ్చింది: నార్నే నితిన్

విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ నుంచి రాబోతున లేటెస్ట్ మూవీ 'ఆయ్'. మ్యాడ్ చిత్రంతో మెప్పించిన డైనమిక్ యంగ్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 15న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా హీరో నార్నే నితిన్ మీడియాతో 'ఆయ్' సినిమా విశేషాలను తెలియజేశారు.. సినిమాకు ముందుగా 'ఆయ్' అనే టైటిల్‌ను అనుకోలేదు. అరవింద్‌గారి ఆలోచనతోన ఈ టైటిల్ పెట్టాం. అందుకు కారణం.. గోదావరి స్లాంగ్‌లో ఆయ్ అనే పదాన్ని కామన్‌గా వాడుతుంటాం. అలాగే సినిమాలోని పలు సందర్భాల్లో ఈ పదాన్ని వాడటాన్ని చూడొచ్చు. కాబట్టే టైటిల్‌ను 'ఆయ్' అని ఫిక్స్ చేశాం. సినిమాలో ఫుల్ ఫన్ ఉంటుంది. కాబట్టి పోస్టర్స్‌లో అంతా ఫన్ బాత్ అనే పెట్టాం. ఇది డైరెక్టర్‌గారి ఆలోచన. సినిమా విడుదలైన రోజున ఆ విషయం స్పష్టంగా అందరికీ అర్థమవుతుంది. ఆగస్ట్ 15న చాలా సినిమాలు రిలీజ్‌లున్నాయి. అయితే మాకుండాల్సిన ఆడియెన్స్ మాకున్నారని అనుకుంటున్నాం. మంచి ఫన్ ఉన్న గోదావరి బ్యాక్ డ్రాప్ మూవీ వచ్చి చాలా కాలమైంది. కచ్చితంగా ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాం. చిన్నప్పటి నుంచి నాకున్న గోదావరి ఫ్రెండ్స్‌తో మాట్లాడటం, వాళ్లు మాట్లాడేటప్పుడు వినటం చేశాను. కాబట్టి 'ఆయ్' మూవీలో స్లాంగ్ మాట్లాడేటప్పుడు నాకేమీ ఇబ్బందిగా అనిపించలేదు. దర్శకుడు అంజి కె మణిపుత్ర అమలాపురం కుర్రాడు. ఆయనకున్న ఫ్రస్టేషన్స్, లైఫ్‌లో ఆయన చూసినవన్నీ కలిపి చేసిన సినిమానే 'ఆయ్'. డైరెక్టర్ ఎవరితోనైనా ఇట్టే కలిసి పోయే వ్యక్తి. సెట్స్‌లో అందరితో ఫ్రెండ్లీగా ఉంటారు. ఎన్టీఆర్‌గారు ట్రైలర్ చూశారు. ఆయనకు కామెడీ బాగా నచ్చింది. ఎంజాయ్ చేశారు. సినిమా చూసిన తర్వాత కూడా ఆయన దగ్గర నుంచి అలాంటి రెస్పాన్స్ వస్తే బావుంటుందనిపిస్తుంది.



## నాగశౌర్య, రామ్ దేశిన రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని అనౌన్స్ చేశారు. డెబ్యుటెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వం వహించే ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై న్యాకమ్మర్ శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ఈ నూతన చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైయింది.

డైరెక్టర్ రమేష్, ప్రముఖ దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవిఎస్ చౌద, శ్రీను వైట్ల వద్ద డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో వర్క్ చేశారు. అనేక విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా పనిచేశారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందే ఈ చిత్రంలో సముద్రఖని, రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్‌లతో సహా ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పనిచేస్తుండగా హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్‌గా పని చేస్తున్నారు.



## అందర్ని ఆశ్చర్చపరిచే విధంగా..ఇదం జగత్ గ్లింప్స్

కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా వుంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్ అంటే.. అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. నవంబరు 8న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లుగా ఈ గ్లింప్స్‌లో ప్రకటించారు. కాగా ఈ గ్లింప్స్‌ను చూస్తుంటే.. మన పురాణాలు, ఇతిహాసాల్లోని ఆసక్తికరమైన పాయింట్‌ను తీసుకొని ఈ చిత్రం రూపొందించినట్లుగా తెలుస్తుంది. ముఖ్యంగా మన శ్రీచక్రం గురించి చెబుతున్న పాయింట్ అందరికి గూజ్‌బంప్స్ తీసుకొచ్చే విధంగా వుంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని ఈ గ్లింప్స్‌ను చూస్తుంటే అర్థమవుతుంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144